ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 15, డిసెంబర్ 2022 | 16 పేజీలు




## ఓటర్ దరఖాస్తుల డిజిటలైజేషన్‌ను వెంటనే పూర్తి చేయాలి

-ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

16లో...



# పెద్దోళ్లకు పిదప బుద్ధులు

● ఏదులాపురం చెరువు సాక్షిగా ఎంగిలి చేష్టలు ●

- చెరువు శిఖం కబ్జాలో ఐదుగురు ప్రముఖులు
- అక్రమంలో పాలుపంచుకున్న నాలుగు పార్టీల నేతలు
- పాపంలో ప్రముఖ రియల్టర్ కీలకపాత్ర
- కళ్ళముందే కరిగిపోయిన 25 ఎకరాల శిఖం భూములు
- సర్వే జరిగితే బయట పడనున్న పెద్దల భాగోతాలు

ఉన్నఊరు కన్నతల్లి లాంటిదంటారు. అటువంటి ఊరును కాపాడే చెరువును వాటాలు వేసుకొని మరీ పంచుకుంటున్నారు నాలుగు పార్టీల నాయకులు. అంజనం వేసినా దొరకని రీతిలో ఈ అక్రమానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించాడు ఓ ప్రముఖ రియల్టర్. ఇంకేముంది సూర్యానగర్, చంద్రానగర్, బృందావన్ పేరుతో చెరువు శిఖం భూముల్లో వెంచర్లు వెలియగా, ఏదులాపురం గ్రామ పంచాయతీ నుండి యథేచ్ఛగా లేఅవుట్లు కూడా పుట్టుకొచ్చాయి. మొత్తంగా 25 ఎకరాల చెరువు శిఖం భూములు ప్లాట్లుగా మారిపోయాయి. అ ప్లాట్లు కొన్న వారికి మాత్రం పాట్లే మిగిలాయి.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..



8లో...

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా ప్రత్యేక చర్యలు

-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల కళాశాల, పాఠశాల, ఏకలవ్య పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య రీత్యా అన్ని జాగ్రత్తలు తీసుకొని వారి చదువుకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడడానికి సకాలంలో పౌష్టికారమైన ఆహారం అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమాశేం మందిరంలో గురుకులాలకు వివిధ సరుకులు సరఫరా చేస్తున్న టెండర్ దారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యం అందాలి

టీవివిపిలో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

ఆధునీకరించిన భవనాలన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి కొత్త శోభ



16లో...



16లో...

## సీనియార్టీ జాబితా సిద్ధం చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పనిచేయుచున్న ఉద్యోగుల యొక్క సీనియార్టీ జాబితా సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారులు సమన్వయంతో తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించారు.

# పెద్దోళ్ళకు పిదప బుద్ధులు

(మొదటి పేజీ తరువాయి..)

కంచె చేను మేసిన చందంగా మారింది ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం చెరువు దుస్థితి. నాలుగు పార్టీల నాయకులు ఒక్కటై చెరువు శిఖం 25 ఎకరాల భూమిని వెంచర్లుగా మార్చిన తీరు స్థానికంగా తీవ్ర చర్చాశనీయమైంది. ఖమ్మం రూరల్‌లో ప్రముఖ రియల్టర్‌గా ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి కూడా ఈ పాపంలో పాలుపంచుకోవడంతో కళ్ళమందే ఏదులాపురం చెరువు అనవాళ్ళు కోల్పోయింది. సూర్యానగర్, చంద్రానగర్, బృందావన్ పేర్లతో చెరువు శిఖంలో వెలసిన వెంచర్లు అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తుండగా, చెరువు ఆయకట్టు భూముల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఏదులాపురం చెరువు విస్తీర్ణం రెవెన్యూ లెక్కల ప్రకారం 99 ఎకరాలు ఉండగా, ప్రస్తుతం చెరువు విస్తీర్ణం 74 ఎకరాలకు కుదించుపోయింది. ఈ ప్రాంతంలో కొంత మంది రాజకీయ ప్రాముఖ్యత కలిగిన నాలుగు పార్టీలకు చెందిన నలుగురు చెరువును చెరపట్టిన సదరు ప్రబుద్ధుల పుణ్యమా అని ఆ వ్యక్తులను మోస్తున్న రాజకీయ పార్టీలకు కూడా కళంకంగా మారింది. సంబంధిత చెరువు శిఖం ఆక్రమంలో 2010 నుండి ప్రారంభం కాగా నేటికి కొనసాగుతుండటం అధికారుల మెతక వైఖరికి అద్దం పడుతుంది. ముఖ్యంగా గ్రామ పంచాయతీని అప్పట్లో ఏలిన ఓ ప్రజా ప్రతినిధి ఈ పాపానికి సహకరించడంతో అడ్డగోలుగా లే అవుట్ అనుమతులు పుట్టుకొచ్చినట్లు తెలుస్తుంది. అక్రమ లేఅవుట్ అనుమతులలో ఏదులాపురం గ్రామ పంచాయతీ ఘనత వహించగా చివరకు చెరువు శిఖం భూములకు కూడా అనుమతులు ఇవ్వడం అక్రమానికి అద్దం పడుతుంది. మాజీ ప్రజాప్రతినిధితో పాటు గోళ్ళపాడుకు చెందిన ఓ అధికార పార్టీ నేత, ఖమ్మం నగరానికి చెందిన ఓ ద్వితీయ శ్రేణి ఎర్రపార్టీ నేత, ఖమ్మం రూరల్ మండలంలోని కాంగ్రెస్ నేతతో పేరులోనే దీనోద్ధరణ కలిగిన మరో కబ్జాకోరు ఈ అక్రమాలకు తెర లేపగా ప్రముఖ రియల్టర్ ఒకరు తన బ్రాండ్‌తో ఏకంగా వెంచర్లే ప్రారంభించాడు. సదరు రియల్టర్‌కు జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉండటంతో పాటు రియల్ రంగంలో రాష్ట్ర రాజధాని వరకు వెళ్లటంలో సదరు వెంచర్లలో ప్లాట్లు కొనడానికి కొనుగోలుదారులు ముందుకు వచ్చారు. ఫలితంగా నేడో,రేపో ఏదులాపురం చెరువు సమగ్ర సర్వేకు రెవెన్యూ అధికార యంత్రాంగం సన్నద్ధం అవుతున్న తరుణంలో సదరు ప్రముఖ రియల్టర్‌ను నమ్ముకొని చెరువు శిఖంలో భూములు కొనుగోలు చేసిన బాధితులు రోడ్డెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే చెరువును చెర పట్టిన మూడు వెంచర్ల యజమానులతో పాటు సదరు ప్రముఖ రియల్టర్ చీకటి కోణాలు కూడా బాధితుల ఆందోళన సాక్షిగా బట్టబయలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏదులాపురం చెరువు సమీపంలో కూడా క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ఓ వైపు ప్రయత్నాలు జరుగుతుండగా, మరో వైపు సమగ్ర సర్వే దిశగా అధికారుల అడుగులు పడుతుండటంతో చెరువు చెర పట్టిన సదరు పెద్దల పిదప బుద్ధులు బయటపడబోతున్నాయి.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి

## బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్



**భూపాలపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబందిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. బుధవారం ప్రగతి భవన్‌లో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలసి జిల్లాలో ఉన్న బ్యాంకర్లుతో రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రికవరి, పీఎంజిపివై రుణాలు, ఎఫ్‌పిఓల ఏర్పాటు, ఎస్సీ కార్పోరేషన్ రుణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత సంవత్సరం 973 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యాలకు సెప్టెంబర్ నాటికి రూ.251.32 కోట్లు, 446.57 కోట్ల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 98.89 కోట్లను అందించామని అధికారులు తెలిపారు. పంట రుణాల లక్ష్య సాధనలో వెనుకంజ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ఎస్‌బిఐలు తక్కువగా పంట రుణాల పంపిణీకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకులలో రైతులకు ధరణి ద్వారా భూవివరాలు పరిశీలన చేసి రుణాలు అందజేయాలని అట్టి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. డిసెంబర్ 5 నాటికి 2 వేల 988 స్వశక్తి సంఘాలకు రూ.154.24 కోట్లు, మెప్మా కింద 74 స్వశక్తి సంఘాలకు దాదాపు రూ.4.04 కోట్ల రుణాలను అందించామని అధికారులు తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 686 స్వశక్తి సంఘాలకు రూ. 3.60 కోట్ల ఎన్‌పీఏ ఉందని వివరించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఎస్సీ కార్పోరేషన్ సంబందించి 54 యూనిట్లకు ప్రభుత్వం సబ్సిడి విడుదల చేసినప్పటికి గ్రౌండ్ కాకపోవటంకు గల కారణాలను అడిగి తెలుసకున్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడి యూనిట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాది కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు 26 ప్రాజెక్టులకు రూ.51.13 లక్షల రుణాలు అందించే యూనిట్లను ఏర్పాటు చేసి 208 మందికి ఉపాది కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఎంలు అలీముద్దిన్, శ్రీధర్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, జీఎం ఇండస్ట్రీస్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు పాల్గొన్నారు.

**సఖీ కేంద్రం నిర్మాణ పనుల పరిశీలన**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రలంలో నిర్మాణంలో గల సఖీ కేంద్ర భవన నిర్మాణ పనులను బుధవారం కలెక్టర్ భవేశ్‌మిశ్రా జిల్లా సంక్షేమ అధికారి సామ్యూల్‌తో కలసి పరిశీలన చేశారు. రూ. 48.69 లక్షలతో నిర్మిస్తున్న భవన పనులు 80 శాతం పూర్వయ్యాయని, మౌలిక సదూపాయాల కల్పన కోసం మరో 15 లక్షలను విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు.

# విద్యార్థుల్లో నూతన సృజనాత్మకతలను వెలికితీయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థుల్లో నూతన సృజనాత్మకతలను వెలికితీయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. బుధవారం జనగామ పట్టణంలోని సాన్‌మారియా హైస్కూల్‌లో జిల్లాస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి గురించ తెలుసుకోవడమే సైన్స్ అని, సమాజం గురించి తెలుసుకోవడమే సోషల్‌సైన్స్ అన్నారు. ప్రకృతికి దగ్గరగా ఉండి ప్రకృతిని అర్థం చేసుకున్న వారిపేరు మాత్రమే సైన్స్‌కు పెడుతున్నామని అన్నారు. సైన్స్ అనేది ఒక సైంటిఫిక్‌గా సిద్ధాంతాల రూపకంగా రాసుకుంటున్నామనానరు. ఏదైనా కొత్త ప్రయోగం చేయాలి అనుకుంటే మనం ప్రకృతికి దగ్గరగా ఉండాలన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అందరూ ప్రకృతికి చాలా దూరంగా ఉంటున్నారని చాలామందికి ఏ మొక్క అంటే ఏమిటో తెలియదని, ఏ వస్తువులు ఎందుకు ఉపయోగపడుతాయో తెలియని పరిస్థితుల్లో సమాజం ఉందన్నారు. ప్రకృతిలో ఏం దొరుకుతుందో అలానే వాడితే సమాజం బాగుంటుందన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలలో ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో ప్రకృతికి దగ్గరగా ఉండే విధంగా వారికి అర్థమయ్యే రీతిలో బోధనలు చెప్పాలని సైన్స్ దాని ప్రాముఖ్యత గురించి వివరించాలని అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనలు నిర్వహించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉన్నత శిఖరాలు అవరోధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ వాటి ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బుధ, గురువారాలలో సుమారు 250ప్రదర్శనలు జరుగుతాయని, సైన్స్‌ఫెయిర్‌లో ప్రభుత్వ పాఠశాలలు కేజీబీవీ గురుకులాలు మోడల్‌స్కూల్స్, ప్రైవేట్‌స్కూల్స్ మొత్తంగా 58పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలియచేశారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, డీఈవో కె.రాము, జిల్లాసైన్స్ అధికారిని గౌసియాబేగం, సీపీవో ఇస్మాయిల్, పెద్ది వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలు ప్రారంభించిన కల్నల్ డాక్టర్ బిక్షపతి



**జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :**

పోతన సాహిత్య సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ప్రారంభించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావెల రవి అధ్యక్షత వహించగా డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ యువత క్రీడలు అనేవి వారి దినచర్యలో ఒక భాగంగా తప్పనిసరిగా కావాలని, మానసిక శారీరక ఎదుగుదలకు క్రీడలు అనేవి ఎంతో దోహదపడుతాయన్నారు. నేటి సమాజంలో చెడుఅలవాట్లకు బానిసలు కాకుండా క్రీడాలద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా నిలకడవంతమైన జీవితాన్ని గడపవచ్చునన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా సీనియర్ నాయకులు పిట్టలకుమార్, మేప జనగామ జిల్లా నాయకులు టీఎన్‌జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండేలా శ్రీనివాస్, జనగామ టీజీవీపీ పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, ఆర్గనైజర్స్ కనకరాజు, రామరాజు, మనోజ్‌లతోపాటు జనగామ యువత, కేసిరెడ్డిపల్లి యువత పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ శశాంక



**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**

ఓవర్ బ్రిడ్జినిర్మాణ పనులను వేగవంతం చేస్తు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండల పరిధి బుద్దారం వద్ద రైల్వే క్రాసింగ్‌పై నిర్మిస్తున్న ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం కలెక్టర్ స ందర్శించి పనులను, పూరర్తి అయిన పిల్లర్ల వర్కును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సుమారు 80కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని, 25శాతం పనులు కాగా 6కోట్లుఖర్చు చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను మ్యాప్ ద్వారా పరిశీలిస్తు అప్రోచ్ రోడ్లకు 30కోట్లు, మిగితా 50కోట్లు భూసర్వేతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులకు వెచ్చించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్లాబ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకరావాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు తానేశ్వర్, డిప్యూటి ఇంజనీరింగ్ అధికారి రాజేందర్, ఎంపిపి మూడు శివాజీచౌహన్, సర్పంచ్ భూక్య కమిలి, తహశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# విద్యలో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

## -జిల్లా కలెక్టర్ శశాంక

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**

విద్యలో ప్రాదాన్యతను సంతరించుకున్న నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే తద్వారా పోటిప్రపంచంలో పూర్తాస్థాయిలో రాణించగలుగుతారని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బంజారా సేవాసమితి పాఠశాలను సంరర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు విద్యతోనే ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి సాధ్యమని, విద్యలో రాణించే వారే తిరుగులేని విజయాన్ని చేజిక్కించుకుంటారని, అందుకు నిరంతర సాధన అవసరమని బాల్యం నుండియే విద్యలో మెలుకువలు నేర్చుకుంటు ఇష్టంగా చేసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థి దశనుండియే ఉన్నతస్థానానికి వెళ్ళే దిశానిర్ధేశం చేసుకుంటు మార్గనిర్దేశం చేసుకోవాలన్నారు. ఉన్నత చదువలో ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఆయా రంగంలో లక్ష్యం దిశగా రాణించాలన్నారు. విద్యలో తమవంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్. శివాజీచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పాఠశాల ప్రధానోపాద్యాయులు రమేష్, విద్యాశాఖాధికారులు శ్రీరాములు, సుధాకర్, ఎంఈఓ పూల్‌చంద్, తహశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, బిఎస్ఎస్ పాఠశాల వ్యవస్థాపకులు తేజావత్ జోగిరాంనాయక్, పాఠశ్రాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

# భూ వివాదంలో ఇరువర్గాలు దాడి -పలువురికి గాయాలు



**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :** భూ వివాదంలో ఇరువర్గాలు దాడి ఘటనలో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఏనుకుంటతండా గ్రామ పంచాయితీలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం ఎనుకుంటతండా గ్రామానికి చెందిన కేలోత్ వస్రం గత 18సంవత్సరాలు క్రితం వెలగపూడి చంద్రశేఖర్‌రావు దగ్గర కాకరవాయి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 604/ఆ/2 24గుంటల భూమిని కొనుగోలు చేసుకుని అప్పటినుండి వ్యవసాయ చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ఇట్టి క్రమంలో అదే గ్రామానికి చెందిన కేలోతు వెంకన్న మేము సాగు చేసిన భూమిలో వరి పంటలను దౌర్జన్యంగా ఎవ్వరు లేని సమయంలో వరి పంటను కోసుకొని వెళ్ళాడు. ఇట్టి క్రమంలో బుధవారం ఉదయం వ్యవసాయ పనిలో ఉండగా మా పై దాడి చేయగా మా నాన్న కేలోతు వస్రం రమేషన జగని తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. భూ వివాదంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ కేలోత్‌వ వెంకన్నకు వారికి భూమికి పట్టా ఉందని మీ కాడ ఏమైనా ఆధారాలు ఉంటే కోర్టుకు వెళ్ళాలని ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని తీసుకోవచ్చని నీకు ఏలాంటి ఆధారాలు లేకుండా ఆ భూమి పైకి వెళ్ళరాదని సూచించారని తెలిపారు.

**- కేలోతు వెంకన్న చెప్పిన వివరాలు ప్రకారం** కేలోతు వెంకన్న తన తండ్రి అన్నదమ్ములైన వారసత్వంగా వచ్చిన భూమి పంచుకోగా కేలోతు వెంకన్నకు తండ్రి ద్వారా వచ్చిన భూమిని వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా అట్టి భూమిని తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సదాబైనాములో కేలోతు వెంకన్నకు వచ్చిన భూమిని అదే గ్రామానికి సొంత కుటుంబీకులే దొంగ పట్టాలు సృష్టించి వీఆర్వోలను ప్రలోభపెట్టి పట్టాలు చేయించుకోగా అట్టి భూమి చేసే సాగు చేసుకుంటున్నా వెంకన్నను కేలోతు వస్రం, కేలోతు శ్రీను, కేలోతు రమేష్, కేలోతు నాగేశ్వరరావు, కేలోతు జగన్ విచక్షణారహితంగా వెంకన్న పై దాడి చేసి తీవ్రంగా స్పృహ కోల్పోయిన వెంకన్నను గ్రామస్తులు చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. గతంలో పనిచేసిన వీఆర్వోలు ఇష్టానుసారం సాధాబైనాములో భూములకు పట్టాలివ్వడం ద్వారా గ్రామాల్లో ఘర్షణలకు తావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ధరణి భూముల మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**కామేపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీసెంటర్‌లో కాంగ్రెస్ వార్ రూమ్ పై పోలీసుల దాడికి నిరసనగా బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కొనుగోలు కార్యాలయంపై పోలీసులు దాడి, సీజ్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలు జరుగుతాయి.ఇక్కడ పోలీసుల పెత్తనం ఏంటి...? ప్రశ్నించారు.కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెలుతుంటే పోలీలులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు.కాంగ్రెస్ వ్యవహారాల్లో పోలీసులు తల దూరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.రాబోయే రోజులలో ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.కాంగ్రెస్ నేతలను పోలీసులు ఆరెస్ట్ చేయడం, కాంగ్రెస్ వార్ రూమ్‌లో పోలీసుల దాడిని నిరసిస్తూ వారితో వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు... షబ్బీర్ అలీ, మల్లు రవి తదితర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన తీరుని ఆయన తప్పు పట్టారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలూ నాయక్, కొర్ర రాములు, నల్లమోతు వెంకటనర్సయ్య, సర్పంచ్ కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీహరిస్వామి, రాందాస్‌నాయక్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్, అజ్మీర శివ, మాలోత్ ప్రేమ్‌కుమార్, భూక్యా సీతారాములు, అజ్మీర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 14** హైదరాబాద్‌లో నిన్న కాంగ్రెస్ పార్టీ వార్‌రూంను సీజ్ చేయడాన్ని ఖండిస్తూ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ ఛౌదరి, రాష్ట్ర కార్యదర్శి సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ కార్యాలయం స్టేటజీ కార్యాలయాన్ని పోలీసులు సీజ్ చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లో యూత్ జోడోబూడె జోడో కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సైదయ్యబాబునాయక్, తల్లాడ మండల అధ్యక్షులు కిరణ్, వెంకట చలపతి రెడ్డి, ఆనంద్ కుమార్, వెంకట ,హరి, జవహర్, రాష్ట్ర కన్వీనర్ బాల నాయక్, సీనియర్ నాయకులు రఘుపతిరెడ్డి, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ట్రైనీ కలెక్టర్ పర్యటన



**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 14** మండలంలో వివిధ గ్రామాలలో ట్రైనీ కలెక్టర్ రాధికాగుప్తా సందర్శించారు. పినపాక, గోపాలపేటలలో డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు జరుగుతుండగా వాటిని పరిశీలించి సమీపంలోని లబ్ధిదారులతో కొద్దిసేపు మాట్లాడారు. శిక్షణ పొందుతున్న కలెక్టర్‌కు రెవిన్యూ పరంతో పాటు వివిధ విభాగాలలలో అవగాహన పెంపొందించటం కోసం ప్రాథమిక దశలో తెలుసుకోవడం కీలకం కానుండటంతో ఆమెకు శిక్షణ ఎంతో దోహదపడుతుందని చెప్పవచ్చు. ఆమె వెంట తాహశీల్దారు శ్రీలత, గిర్దావర్ రాధిక పాల్గొన్నారు

# శబరిమలైకు బయల్దేరిన అయ్యప్పలు



**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 14** తల్లాడ పట్టణంలో 12 మంది అయ్యప్ప భక్తులు బుధవారం శబరిమలైకు తరలివెళ్లారు. 41 రోజులు దీక్షచేసి గురుస్వామి ఎన్ ప్రసాదశర్మచే ఇరుమళ్ల కట్టించుకుని సాయంత్రం కుటుంబసభ్యులతో కలసి ఆలయానికి వెళ్లి శబరిమలైకు తరలివెళ్లారు ఈపోలు లాలయ్య, పొన్నం శ్రీకాంత్, ఆధ్వర్యంలో బక్తులు శబరిమలైకు తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో దూపాటి నరేష్‌రాజు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** రీచార్జ్‌కి డబ్బులు ఇవ్వలేదని మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన యడ్లపల్లి సురేందర్(24) తన మొబైల్ ఫోన్‌లో నెట్‌బ్యాలెన్స్ రీచార్జ్ చేయించుకునేందుకు తల్లిని డబ్బులు అడిగాడు. కూలి డబ్బులు వచ్చిన తరువాత ఇస్తానని తల్లి చెప్పడంతో మనస్థాపం చెందిన సురేందర్ పురుగుల మందు త్రాగా ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు హుటాహుటీన అశ్వారావుపేట పభ్రుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండగా కొత్తగూడెం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సోషల్ మీడియా టీంపై పోలీసుల దాడిని ఖండించండి



**సత్తుపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీమ్‌కు చెందిన సురేష్ కనుగోల రూమ్ పై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు శివ వేణు, కె. సాల్మన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేస్తూ ఆ పార్టీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కుమారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, ఎ స్సీ సెల్ నాయకులు ఆలావత్ వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట రాజేష్, పార్టీ నాయకులు రాయల కోటేశ్వరరావు, జొన్నల గద్ద శ్రీను, మచ్చా రామకృష్ణ, వెలిశాల వెంకటాచారి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు చేయూత అభినందనీయం

**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కామేపల్లి క్లస్టర్ సీఆర్పీ జి.మోహన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం పీఆర్టీయు మండల శాఖ ద్వారా సేకరించిన విరాళాల మొత్తం రూ.10వేలను మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు మోత్కూరు మధు ద్వారా బుధవారం అందజేశారు. .ఈ కార్యక్రమంలో వైవి, రాయల నర్సింహారావు, గుడిపూడి శ్రీనివాసరావు, పొట్ల నాగేశ్వరరావు, పి.రాములు, ఎస్.వెంకటేశ్వర్లు, టి.వెంకన్న, కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రావుకు కాంగ్రెస్ నేతల పరామర్శ

**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జాస్తిపల్లి గ్రామంలో మాజీ మండల వైస్ ఎంపీపీ రాయల భాస్కర్‌రావు మాతృమూర్తి మరణ వార్తను తెలుసుకొని ఆమె మృతదేహంపై పూలమాలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి వేసి బుధవారం నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.లింగాల ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి కూడా రాయల భాస్కర్‌రావును ఓదార్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవోల సంఘం జిల్లా కోశాధికారిగా జీవీఎస్

**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల పంచాయితీ అధికారుల సంఘం జిల్లా కోశాధికారిగా కామేపల్లి ఎంపీవో గొడుగు వెంకటసత్యనారాయణ ఎన్నికైయ్యారు.బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ యూనియన్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీవోల యూనియన్ జిల్లా కార్యవర్గంను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా పి.వీరస్వామి, జనరల్ సెక్రటరీగా టీపీఎల్ఎన్ శాస్త్రి, అసోసియేట్ అధ్యక్షులుగా టి.కృష్ణ, ఉపాధ్యక్షులుగా డి.రాజేశ్వరి, జాయింట్ సెక్రటరీగా కె.శ్రీదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.రామచందర్‌రావు ఎన్నికైయ్యారు. జిల్లా కోశాధికారిగా జీవీఎస్ ఎన్నిక కావడం పట్ల ఎంపీడీవో పివీఎస్ఎన్ గుప్తా, మైలవరపు సాంబశివరావు, ఐల వెంకటసత్యనారాయణచారి, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

సారపాక ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో సారపాక సెంటర్ వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, డిసిసి అధ్యక్షులు, శాసనసభ్యులు పొదెం వీరయ్య పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయ వ్యవహారాలపై పార్టీ నిర్మాణ ప్రతిష్టపై ప్రజావాణిగా నిర్వహిస్తున్న సునీల్ కొనుగోలు సర్వే టీం కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ వార్ రూమ్ సీజ్ చేయపడంపై నిరసనగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, బూర్గంపహాడ్ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దుగ్గెంపుడి కృష్ణరెడ్డి, బట్టా విజయ్‌గంధీ, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, మందా నాగరాజు, బెల్లంకొండ వాసుదేవరావు, కణితి కృష్ణ, చలాల్ల వెంకట్‌నారాయణ, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన మర్రి కావ్య లక్షరూపాయల విరాళాన్ని అందించారు. బుధవారం శ్రీస్వామి దర్శనార్థమై కుటుంబసమేతంగా విచ్చేసిన వీరు దర్శనాంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## జీసీసీ హమాలీ కార్మికుల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జీసీసీ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి చార్జీలు పెంచుతూ ఆగష్టు నెలలో సివిల్‌సప్లై మంత్రి సమక్షంలో చేసిన వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని సిఐటీయూ నాయకులు నకిరికంటి నాగరాజు, బి.వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన వేతన ఒప్పందాన్ని అమలు చేయకపోవడంతో సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని ఉల్లంఘించి కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని, వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని, రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎమ్మెల్యే పాయింట్ల దగ్గర మంచినీరు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలను కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీసీసీ హమాలిని జీసీసీ కార్పొరేషన్‌లో నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కే.సత్య,సివిల్‌సప్లై జీసీసీ హామాలీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృత సమస్యల సాధనకు అలుపెరగని పోరాటాలు చేద్దాం

**-సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా జరుపుకుందాం**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా**

భద్రాచలం ప్రభాతవార్త:




ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగి అపరిష్కృత సమస్యల సాధనకు అలుపెరగని పోరాటాలు చేద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా అన్నారు. స్థానిక అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకోజు సునీల్‌కుమార్ అధ్యక్షతన బుధవారం గిరిజన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. అనేక సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్క గిరిజనులకు పట్టాలు అందేలా కృషి చేయాలని చెప్పారు. దళిత బంధు పథకంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు దళారుల మూలంగా ఈ పథకం అపహాస్యం పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ నిర్మించి నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హత ప్రకారం కేటాయించాలని , స్థలం ఉంటే ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.3లక్షలు ఇస్తామని చెబుతోందని కానీ అసలు ఇళ్ల స్థలాలు లేని వారు అనేక మంది ఉన్నారని ముందు వారికి ప్రభుత్వపరంగా ఇంటి స్థలాన్ని కేటాయించి ఆ తర్వాత నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి వరదల వల్ల నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన పరిహారం ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని అనర్హులు పథకం ద్వారా లబ్ధి పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సరైన వైద్యం అందడం లేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత వల్ల పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందని వెంటనే ఆసుపత్రిల్లో వైద్యుతో పాటు సిబ్బందిని నియమించాలన్నారు. అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21వ తేదీన రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఈనెల 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడల జరుపుకుందామనీ, ఈ సందర్భంగా అరుణ పథకాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎవూరి బ్రహ్మం, ముత్యాల విశ్వనాథం, సారయ్య, పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరెడ్డి, రావులపల్లి రవికుమార్, గుతుత్ల సత్య నారాయణ, నరాటి ప్రసాద్, చంద్రసరేంద్రకుమార్, చంద్రగురి శ్రీనివాసరావు, యార్లగడ్డ భాస్కరరావు, దేవరకొండ శంకర్, కమటం వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, మున్నా, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా చైతన్యయాత్ర

**-మున్నూరుకాపు మండల అధ్యక్షుడు సూరిబాబు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో అత్యదిక జనాభా కలిగిన మున్నూరు కాపులను ఒకతాటిపైకి తెచ్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య ఆధ్వర్యంలో మున్నూరుకాపుల చైతన్య యాత్రను రాజకీయాలకు అతీతంగా ఐక్యత కోసం నిర్వహిస్తున్నట్లు ఈ చైతన్యయాత్రను జయప్రదం చేయాలని మున్నూరు కాపు మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు పిలుపునిచ్చాడు. మండల పరిధిలోని బండిరేవు గ్రామంలో జరిగిన మున్నూరుకాపుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో 24 శాతం జనాభా కలిగిన ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని, 119 నియోజకవర్గాలలో మున్నూరు కాపుల ఐక్యత కోసం రాష్ట్ర అద్యక్షుడు కొండా దేవయ్య చైతన్యయాత్రను చేపట్టారని, ఈ నెల 19వ తేదీన వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రంలో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ కలిగిన పార్టీ సీపీయం

**-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని స్థానిక బండారు చందర్రావు భవన్ నందు జరిగిన సీపీయం పార్టీ కార్యదర్శి వర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. సీపీయం పాత్ర విధానపరమైన విమర్శలు చేస్తే వాటికి సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ పార్టీ కానీ, ఎమ్మెల్యే కానీ స్పందించాల్సిన రీతిలో స్పందించడం లేదని, భద్రాచల నియోజకవర్గానికి జరుగుతున్న అన్యాయంపై అందరిని కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి ఐక్య పోరాటాలు చేయాలని సూచిస్తే వాటిని వేరే విదంగా అర్థం చేసుకుని వ్యక్తిగతంగా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో అనైతిక పొత్తులు పెట్టుకోవడానికి గతంలో పెట్టుకున్న పొత్తులు ఉదాహరిస్తూ మాట్లాడుతున్నారని, గడిచిన ఎన్నికల్లో మీరేమైనా కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేశారా ..? టిడిపి, వామపక్ష పార్టీ అయిన సీపీఐతో పొత్తు పెట్టుకుని కాదా గెలిచింది అని ప్రశ్నించారు. పొత్తులు గురించి మాట్లాడేటప్పుడు ఒకసారి పునరాలోచించుకోవాలని అన్నారు. మత్తోన్మాద బిజేపీని అధికారంలోకి రాకుండా చేడం కోసం ఆనాడు మద్దతు ఇవ్వడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పార్టీ చేసిన పనేంటని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నడిచేటప్పుడు తెలంగాణ కోసం భద్రాచలం నియోజకవర్గం ముక్కలుగా విభజించి నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. భద్రాచలం ఈ విధంగా నాశనం అవ్వడానికి కారణం ఎవరని, పోలవరం ముంపును ముందే ఊహించి ఆనాడు యూపీఏ 1కు మద్దతు ఇచ్చినా కానీ ఎమ్మెల్యే సన్నం రాజయ్య, ఎంపీగా ఉన్న మిడియం బాబురావు పోలవరం ఆనకట్ట ఎత్తు తగ్గించాలని సీపీయం నాయకత్వంలో పోరాటం చేస్తే కాల్పులు జరిపింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. దళిత బంధు స్కీం కేటాయించే విషయంలో మేము రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని తప్పుపడితే గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా మీరు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అవినీతి జరిగేది నిజం కాదా ..? ఒక్కొక్కరి దగ్గర రెండు నుండి మూడు లక్షల వరకు వసూలు చేసేది నిజం కాదా దీనికి బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం .. మీరు సిద్ధంగా ఉన్నారా ..? అని అన్నారు. ఇప్పటికైనా భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలకు తెలియజేసేది ఏమిటంటే ఏదైనా చర్చించాలనుకున్నా .. మాట్లాడాలనుకున్న విదానపరమైన చర్చలు గాని, ప్రభుత్వ విదానాలపై విమర్శలు గాని చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ సమావేశానికి బండారు శరత్‌బాబు అధ్యక్షతన వహించగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, సున్నం గంగ, వై.వెంకటరామారావు, పీ.సంతోష్, ఎన్.లీలావతి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం



*బోనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*
ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలే మార్గమని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇళ్ళు లేని పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇళ్ళ స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు కేటాయించాలన్నారు. అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, పెన్షన్ ప్రతి నెల మొదటి వారంలోనే ఇవ్వాలన్నారు. ధరణి పోర్టల్‌లో లోసుగులు తొలగించి భూముల సమస్యలు పరిష్కరించాలని, రైతుల రుణమాఫీ అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని 30పడకల ఆస్పత్రిగా ఆధుకరించి, అన్ని జబ్బులకు వైద్యం అందించే విధంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని దళితులకు దళితబంధు, బీసీలకు బీసీ బంధు గిరిజనులకు గిరిజన బంధుపథకాలు అమలు చేయాలన్నారు. ఆర్వోబి కింద జీవనోపాధి పొందే చిరువ్యాపారులను ప్రత్యామ్నాయం చూపకుండా అమానుషంగా ఖాళీ చేయించి, వారి స్వంత స్థలాలను చూపి, వారి జీవనోపాధి మెరుగుకోసం రుణసదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఆర్‌అండ్‌బి రోడ్లకు త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహాశీల్దార్ సంగు శ్వేతాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, బొమ్మినేని కొండలరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖ కార్యదర్శులు గడిద కృష్ణ, యంగల పెద్ద రమేస్, బుర్రి నాగేశ్వరరావు, బెజవాడ నరేషన, యంగల కృష్ణవేణి, బెజవాడ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను వంచిస్తున్న ప్రభుత్వాలు



*చింతకాని, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*
పేదలకు ఇచ్చిన హామిల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి బుధవారం విమర్శించారు. చింతకానిలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యలు పరిష్కరించ కుండా దొగే దొంగ అనే సామెతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబుచులాడు తున్నాయని ఆయన పేర్కొన్నారు. బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వాగ్దాలన్నీ ఉచిత వాగ్దానాలుగా మిగిలి పోయాయన్నారు. అర్హులైన వారికి ఆసరా పెన్షన్‌లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, దళితబంధు తరహాలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని, రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేయాలని, పీహెచ్‌సి సెంటర్స్‌లో 100పడకల హిస్పిటల్‌గా మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, రాసాలా మోహన్‌రావు, మండల సహాయ కార్యదర్శులు దుసరి గోపాలరావు, అబ్బురి మహేష్, నాయకులు సింగారపు సత్యనారాయణ, పదిమలా వెంకటనర్సయ్య, ఎస్‌కె చిన్నజాన్, మార్గం శ్రీను, నక్కనబోయిన కృష్ణ, నారాపోగు నాగార్జున, రాంరెడ్డి, జానకిరాములు, గోగుల ఆది, దస్తగిరి, సల్లగుండ్ల వెంకటేశ్వర్లు, యాదగిరి, రెడ్డిబోయిన సతీష్ పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో స్పృహకోల్పోయిన మానసిక వికలాంగుడు

**స్పందించిన స్టేషన్ మాస్టర్-ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది**

*చింతకాని, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



చింతకాని రైల్వే స్టేషన్ పరిసరాల్లో మతిస్థిమితం లేని వ్యక్తి అట్టి పరిసరాల్లో తిరుగుతూ ఉండేవాడు. ఈ క్రమంలోనే బుధవారం స్టేషన్‌లో ప్లాట్‌ఫాం మీద మధ్యాహ్నం ఆకస్మాత్తుగా పడిపోయి స్పృహకోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉంటడం జరిగిందని, దీనితో చింతకాని స్టేషన్ మాస్టర్ స్పందిచంఇ 108కు సమాచారం అందించగా 108సిబ్బంది కోట భానుసహాన్, ఎంఎం చక్రవర్తి హుటాహుటిన సంఘటన స్థలం చేరుకొని బాధితునికి ప్రథమ చికిత్స అందించి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి డా॥ ప్రేమలత, వారి బృందం వైద్యం అందించారు. ప్రస్తుతానికి వికలాంగుడు ఆరోగ్యం నిలకడగా ఉందని 108 సిబ్బంది తెలిపారు.

# పేద ప్రజల సమస్యలు పరిష్కరించాలి

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 14*




తల్లాడ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుదవారం తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై ముఖ్యంగా ఇళ్లు లేని వారికి ఇళ్ల స్తలాలు ఇవ్వాలని ఇళ్లు స్తలాలు ఉండి ఇల్లు లేని వారికి ఇళ్లు ఇవ్వాలని , ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు ఇవ్వాలని , దరణి అవకతవకలను సరిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సబ్యులు మద్దోజు శ్రవణ్‌కుమార్, మండల కార్యదర్శి ఓర్సు రమేష్, తమ్మారపు వెంకేటశ్వర్లు, సహాయ కార్యదర్శి రాయప్ప, పోతురాజు రమేష్, పఠాన్ ఖాదర్‌ఖాన్, ప్రసాద్, రాంబాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు

# నామా ను సన్మానించిన జెడ్పిటిసి కనకదుర్గ



*వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:*
ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావును ఢిల్లీలో వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ ఆయన నివాసం నందు కలిసి శాలువా కప్పి సన్మానించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీ వెళ్లిన జెడ్పిటిసి కనకదుర్గ అక్కడ జరిగిన శ్యామలాదేవి పూజా కార్యక్రమంలో కెసిఆర్ సతీమణితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీ వచ్చిన ప్రజాప్రతినిధులకు ఆతిధ్యం అందించిన పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావును కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, లగడపాటిరమేస్, వైఆర్.నాయుడు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో ట్రేడ్‌లైసెన్స్‌లు పరిశీలన



*వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ అనిత బుధవారం వైరాలో మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న షాపుల వద్దకు వెళ్లి ట్రేడ్‌లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎవరు లైసెన్స్‌లు రెన్యువల్ చేయించుకోవాలని, లైసెన్స్‌లు చేయించుకొని ట్యాక్స్‌లు కట్టకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టవద్దని అన్నారు. అనంతరం షాపుల వద్ద మున్సిపాల్ సిబ్బందితో కొలతలు వేయించి షాపుల యొక్క విధి విధానాలను నమోదు చేసుకున్నారు. ట్రేడ్‌లైసెన్స్‌లు తీసుకునేటప్పుడు షాపుల కొలతలో ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపాల్ బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*మధిర, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, రైతు సంఘం నాయకులు శేషగిరిలు మాట్లాడుతూ.... అర్హులైన పేదలకు ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను, ఇళ్ళ స్థలాలను, ఇంటి స్థలం ఉన్న వారికి , ఇంటి నిర్మాణం కొరకు రూ. 10లక్షల ఆర్థిక సహాయం, రేషన్‌కార్డులు, తక్షణమే ప్రభుత్వం మంజూరి చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలను డిజిటల్ గ్రాఫిక్స్‌తో మోసపుచ్చుతున్నారని విమర్శించారు. తక్షణమే సీపీఐ లేవనెత్తిన ప్రజా డిమాండ్లను పరిష్కరించకపోతే లబ్దిదారులను సమీకరించి భవిష్యత్తులో ప్రజా పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. మధిర తహాశీల్దార్ రాంబబుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, చావా మురళజ, మడుపల్లి లక్ష్మణ్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు చెరుకూరి వెంకటేశ్వరరావు, మండల నాయకులు మంగళగిరి రామానుజం, తలారి రమేష్, సిరివేరు శ్రీను, ఊట్ల కామేశ్వరరావు, ఎస్‌కె కొండా సాహెబ్, ఊట్ల రామకృష్ణ, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీనిధి విద్యార్థి

*మధిర,డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి సబ్ జూనియర్ కబడ్డీ ఎంపికలలో శ్రీనిధి పాఠశాలలో చదువుతున్న సీహెచ్ ఉపేంద్ర 9వ తరగతి అద్భుతమైన ప్రదర్శన కనపరచి రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యాడు. ఈ విద్యార్థిని పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ బి అంజన్‌బాబు, ప్రిన్సిపాల్, పీఈటీలు అధ్యాపక బృందం అభినందించారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలి

*బోనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



బోనకల్ మండల ప్రాథమిక వైద్యాధికారి డా॥ శ్రీకాంత్‌కి వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయు మండల కమిటీ కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, కో కన్వీనర్ నరేష్, మండల నాయకులు అప్పాచారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణం

*బోనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నిదులు సహాయంతో ఎల్ గోవిందాపురం గ్రామంలో బుధవారం ఎస్సీ కాలనీలో ఏసుపోగు వెంకటేశ్వర్లు ఇంటి దగ్గర నుంచి కరిణి గోపయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. తమ విధులను నిర్వరిస్తున్న సర్పంచ్ ఉమ్మినేని బాబు, పంచాయితీ కార్యదర్శి రమ, పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కార్పోరేట్ ఏరియాలో సీఎంపీఎఫ్ ట్రైపాట్రైట్ కో ఆర్డినేషన్ సమావేశం

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u> సింగరేణి కార్పోరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సీఎంపీఎఫ్ ట్రైపాట్రైట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ (పా) చంద్రశేఖర్, జీఎం పర్సనల్ బసవయ్య, సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, టీబీజీకేఎస్ నాయకుడు జెబీ మోహన్‌రావు పాల్గొన్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ... సీఎంపీఎఫన నూతన నిబంధనల ప్రకారం ఆన్‌రోల్‌లో ఉన్న ఉద్యోగులందరి వద్ద నుంచి నామినేషన్లు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. అదే విధంగా కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ నిల్వలను వీలైనంత త్వరగా తెలియజేయాలని అధికారులను కోరారు. సీఎంపీఎఫ్ ప్రధాన కార్యాలయాన్ని ఎక్కువ మంది కార్మికులకు అందుబాటులో ఉంచి విలువైన సేవలందించడానికి ధన్‌బాద్ నుంచి రాంచికి మార్చడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు కుమార్‌రెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, రమేష్, జీవీ కిరణ్‌కుమార్, వైవీఎల్ వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, రాజేశ్వర్, రాజేంద్రకుమార్, గట్టుస్వామి, పసికంటి శ్రీనివాస్, చిరంజీవి, పీఎంఆర్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి గ్రామసభ

<u>*చుంచుపల్లి, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



మండల కేంద్రమైన చుంచుపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ గ్రామసభను నిర్వహించారు. పంచాయతీల్లో ఈజీఎస్ పనుల ప్రగతిపై పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఏపీవో, టీఏలు, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఎంపీడీవో రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణలు సంయుక్తంగా మాట్లాడారు. ఇంటి పన్నులు ఈ నెల 15వ తేదీ నాటికి వందశాతం వసూలు చేయాలని, ప్రతీ గ్రామ పంచాయతీలో ఒక క్రీడా ప్రాంగణం తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారర్యదర్శులు, బిల్ కలెక్టర్లు, పంచాయతీ గుమస్తాలు, టీఏలు అనీల్, ఆస్మా, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

<u>*సుజాతనగర్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు మారుతి వెంకన్న అన్నారు. బుధవారం సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ చేస్తారని నేటి వరకు చేయకపోవడంతో దాన్ని వెంటనే మాఫీ చేయాలని, ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని వెంటనే రద్దు చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన పసల్ భీమా పథకాన్ని తెలంగాణలో వెంటనే అమలు చేయాలని, వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర ఎన్ని రోజులైనా దాన్ని ఇంత వరకు అమలు చేయకపోవడం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసీం, బూరుగు ప్రసాద్, చల్ల వెంకటేశ్వర్లు, సురేష్, వినీల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలి

**- పాల్వంచ పట్టణంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ**

<u>*పాల్వంచ క్రైం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u> రెస్టారెంట్‌లు, హోటళ్లలో ప్రజలకు నాణ్యమై ఆహారం అందించాలని, కల్తీలు ఏమైనా జరిగితే వెంటనే యాక్షన్ తీసుకుంటామని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. బుధవారం పాల్వంచ పట్టణంలోని బ్లాక్‌బాక్స్, స్పైసీ, బృందావన్ హోటళ్లల్లో ఫుడ్ శాంపిల్స్‌ను ఆయన సేకరించారు. వాటిని హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. నిల్వ ఉన్న ఆహారాన్ని ప్రజలకు వడ్డించవద్దని, అదే విధంగా అధికధరలకు విక్రయించినా సహించేది లేదని అన్నారు.



## కేటీపీఎస్‌లో హాకీ, బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

<u>*పాల్వంచ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీఎస్‌జెన్కో ఇంటర్ ప్రాజెక్టులు హాకీ, బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను కేటీపీఎస్ 5,6 దశల సీఈ, స్పోర్ట్స్ కౌన్సిల్ హానరబుల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభాకర్‌రావు, 7వ దశ సీఈ వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఈ కే.శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఉద్యోగులు ప్రతీ రోజు క్రీడల్లో పాల్గొని తగినంత వ్యాయామాన్ని చేస్తూ ఉండటం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి కర్మాగారంలో విధులను సమర్ధవంతంగా నిర్వర్తించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ లోహిత్ ఆనంద్, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, రామారావు, మోక్షవీర్, జంగయ్య, వెంకటేశ్వర్లు, వీరసేఖ్వామి, వైటీఎంకే రాజులు పాల్గొన్నారు.

## ఓటరు ధరఖాస్తుల డాటాఎంట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u>




ఓటరు ధరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల సంయుక్త ప్రధాన అధికారి రవికిరణ్‌తో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరుర జాబితా సవరణ కోసం వచ్చిన ధరఖాస్తులను డిసెంబర్ 26లోపు పరిశీలించి పరిశీలించాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... జిల్లాలో సదరం ధరఖాస్తుల ద్వారా దివ్యాంగ ఓటర్లను గుర్తించామని, మూడు రోజుల్లో పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితాలో వచ్చిన అభ్యంతరాలను సత్వరమే పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్లను గుర్తించి నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్వర్ణలత, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కొత్తగూడెం సహాయ ఎన్నికల అధికారి రామకృష్ణ, నవీన్‌లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ఆప్షన్ ఫారాలను వెంటనే అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



కారుణ్య నియామకం ద్వారా కార్యాలయ సబార్డినేట్ పోస్టుల్లో విధులు నిర్వహణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు అంగీకార పత్రాలను ఆప్షన్ ఫారాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి ఆప్షన్ ఫారాలను అందజేయాలన్నారు. కారుణ్య నియామకపు ప్రక్రియలో అవలంభిస్తున్న విధి విధానాలను అభ్యర్థులకు వివరించారు. జిల్లాలో 21 శాఖల్లో కార్యాలయ సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిలో నియామకపు ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మరణించిన ఉద్యోగి తేదీ ఆధారంగా సీనియార్టీ నిర్ణయించడం జరుగుతుందని, గురువారం సాయంత్రం 5 గంటల వరకు కలెక్టరేట్‌లోని ఏవో సెక్షన్‌లో అభ్యర్థులు తమ ఆప్షన్ ఫారాలను అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐవో సులోచనారాణి, రుద్రంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్, ఏవో గన్యా, పర్యవేక్షకులు అనంతరామకృష్ణ. శర్మ పాల్గొన్నారు.

## సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలు

<u>*కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త*</u>

కాటారం మండలకేంద్రంలో సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు వారి వారి శాఖలో వారి పని విధానాన్ని గుర్తించి వారికి ఉత్తమ పురస్కారాలు అందజేయడం జరిగిందని సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చలరల్పల్లి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈపురస్కారాలల్లో చింతకాని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పసుల శంకర్, మల్హార్ మండల ఏఈఓ మనీషా, ఏఎన్ఎం శారధ, ఆశా వర్కర్ సునీతలకు పురస్కారాలను అందజేయడం జరిగినట్లు తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిధులు పరచు కోదండరాం, సుంకరి ప్రశాంత్‌లు మాట్లాడుతూ..సహ చట్టం రక్షణ వేదిక ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతునట్నుఉలన తెలిపారు. అవినీతి అంతమొందించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నారమల్ల సారయ్య, కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్, మహముత్తారం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా సభ్యులు దుప్పటి ప్రవీణ్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సంసిద్ధులు చేయాలి : డీఈవో

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**

చిన్నతనం నుంచే విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లు ఎలా ఎదుర్కోవాలనే తరగతి గదుల్లో అవగాహన కల్పించి వారినరి సంసిద్ధులు చేయాలని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. బుధవారం పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌పై అవగాహన కల్పించారు. హైదరాబాద్ నుంచి స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కో ఆర్డినేటర్ లక్ష్మీపతిరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ ఇన్నోవేషన్ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నాయని, ప్రస్తుతం నేరుగా ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించి పాఠశాల



స్థాయిలో విద్యార్థుళకు స్కూల్ ఇన్నోవేషన్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్, సర్వశిక్ష అభియాన్, ఇంక్విలాల్ ఫౌండేషన్ సంయుక్తంగా గ్రామంలో శిక్షణ కార్యక్రమం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ ఛాలెంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్, స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ అధికారులు మాధవ్, అరవింద్, ప్రకాష్, సంపత్ కుమార్, సీహెచ్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే

**పాల్వంచ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపాలిటీలోని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమీక్షించారు. జరుగుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘు, మేనేజర్ సత్యనారాయణ, టీపీవో ప్రభాకర్, ఏఈ రాము పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**జూలూరుపాడు, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండలంలోని నర్సాపురం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులను బుధవారం ఆయన పరామర్శించారు. గత 47 రోజుల నుంచి డైలీవేజ్ వర్కర్లు సమ్మెబాటలో ఉండటం వల్ల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అవస్తలకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశ్రమ పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని తరచూ శానిటేషన్ చేయాలని చెప్పారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, గుగులోత్ వంశీ, పగడాల అఖిల్, చాంద్‌పాషా, దర్శనాల రాధాకృష్ణ, నిమ్మటూరి పుల్లారావు, కరీం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

### - ఎడవల్లి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**పాల్వంచ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై సైబర్ క్రైం పోలీసులు సీజ్ చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచ అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసులు మఫ్టీలో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాత్రిపూట ఎలాంటి ఐడెంటిఫికేషన్ లేకుండా రావడమేంటని ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్, నోటీసు లేకుండా ఎలా వస్తారని మండిపడ్డారు. పోలీసులు చెప్తున్నట్లుగా ఫిర్యాదులొస్తే రాత్రిపూట ఆఫీస్ సీజ్ చేయడమేంటని ప్రశ్నించారు. నూకల రంగారావు, జలీల్, బీఎన్ చారీ, శ్రీనివాసరావు, కట్టా సోమయ్య, చాంద్‌పాషా, ఇమ్రాన్, వానపాకుల రాంబాబు, బద్ది కిషోర్, రాములు నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్, వెంకన్న, షఫీ, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మనబడి పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో

**చుంచుపల్లి, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండలంలో జరుగుతున్న మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులనను బుధవారం నాడు జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. పాఠశాలల మరమ్మతులు, అదనపు తరగతుల్లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, వైర్ల ఏర్పాటు కార్యక్రమాలను పరిశీలించారు. అంబేద్కర్‌నగర్‌కాలనీ, పెనగడప, బాబూక్యాంప్, చుంచుపల్లి పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ పనులు పూర్తి చేయాలని, క్వాలిటీగా చాలా మంచిగా తయారు కావాలని సంబంధిత కాంట్రాక్టర్లను కోరారు. వీరి వెంట ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ నాగరాజు, టీపీ ఆస్మా, పంచాయతీ కార్యదర్శులు హను మంతు, సీహెచ్ రఘు, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మాలోత్ కళావతి, బాబురావు, బానోత్ గోవిందు, బాబురావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిరుపేద ఆదివాసీలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**చండ్రుగొండ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను నిరుపేద ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాకా మహేష్ దొర కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న నిరుపేద ఆదివాసీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను ఇంటి స్థలాలుగా కేటాయించాలని, గిరిజనేతరుల చేతిలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, నిరుపేద ఆదివాసులకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటేష్, బాటి రామారావు, గుర్రం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను పరామర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

**కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో జరిగిన ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న ఉద్యోగులను టీబీజీకేఎస్ నాయకులు పరామర్శించారు. హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలో ఆపరేషన్ అనంతరం డిశ్చార్జి అయిన ఉద్యోగి వినోద్‌ను, సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగి శంసుద్దీన్‌ను వారు పరామర్శించి మాట్లాడారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎంవో వెంకటేశ్వరరావు, డీవైసీఎంవో సుజాతలతో మాట్లాడారు. ఎండీ రజాక్, చిలక రాజయ్య, గౌస్, నటరాజ్, వెజ్జాల శ్రీనివాస్, గోపి, వినోద్, శంకర్, నామాల శ్రీనివాస్, జయరాంలు పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు

**చుంచుపల్లి, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండలంలోని పెనగడప పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ మాలోత్ కళావతి, పంచాయతీ కార్యదర్శి హనుమంతు, ఈసీ ఈజీఎస్ పిల్లి నాగరాజు, టీపీ ఆస్మా, హెల్త్ సూపర్‌వైజర్ వీరభద్రమ్మ, ఉదయం దేవి, శైలజ, ఎం.జయ, మార్తమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అనీమియా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసావాలు, న్యూట్రీషన్ కిట్స్, కంటి వెలుగు తదితర కార్యక్రమాల గురించి వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వార్‌రూమ్‌పై దాడికి నిరసనగా ఆందోళన

**జూలూరుపాడు, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**

తెలంగాణ పీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, టీపీసీసీ మెంబర్ మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కుటుంబ పాలన చేతల్లో బందీ అయిందని, అంతేకాకుండా ప్రశ్నించే వారిని అడ్డదారుల్లో అణగతొక్కుతూ ప్రజలనుర మోసం చేస్తున్నారన్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రచార



కార్యాలయంపై సైబరాబాద్ పోలీసులను ఉసిగొల్పి కార్యాలయంపై దాడులు జరిపి కార్యాలయానికి సీల్ వేయడంమే కాకుండా కార్యాలయం నడుపుతున్న సునీల్‌ను అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. లకావత్ లచ్చు నాయక్, చాపల మడుగు నరసింహారావు, మందా బాబు, తాళ్లూరి లచ్చయ్య, వీరు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మహనీయుల జయంతి దశమి పర్వదిన మహోత్సవములు సంస్థ నిర్వాహకులు కే.వి.రమణ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు బుధవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కే.వీ.రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు ఆధారంగా మహిళలకు అన్ని రకాల హక్కులు ఉదాహరణకు ఆస్తి హక్కు, సమానత్వ హక్కు, కార్మిక హక్కు, పునర్వివాహ హక్కులు, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన హక్కులు లభించాయని తెలియజేశారు. అంబేద్కర్ స్త్రీజనోద్ధారకుడు అని, అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడి, 80 వేల పుస్తకాలు చదివి విషయాలన్నింటినీ గుర్తుపెట్టుకున్న మహామేధావి అని కొనియాడారు. అదేవిదంగా అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశముపై వ్యాసరచన పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బీఎస్పీ నాయకులు కే.వీ.రమణ, కళాశాల ఇన్చార్జి నాగేశ్వరరావు, అధ్యాపకులు గుడాల శ్రీనివాసరావు, నరేష్‌కుమార్, సత్యేంద్రకుమార్, సుమన్‌కుమార్, సామాజిక కార్యకర్త శ్రీనివాసచారి, బబ్బు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీకమలానందభారతి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీకమలానందభారతి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిదిలో దేవస్థాన అధికారులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి

### -మిషన్‌భగీరథ కార్మికుల సమ్మె

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




పర్ణశాల మిషన్ భగీరథ గ్రిడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకురాలు కొర్సా చిలకమ్మ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్‌తో మిషన్‌భగీరథలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె బాటను పట్టారు. సమ్మె శిభిరాన్ని కొర్సా చిలకమ్మ సందర్శించి మాట్లాడుతూ .. నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని చెప్పి, ఒకనెల జీతమే కార్మికులకు చెల్లించారని, మరో మూడు నెలల జీతాలు చెల్లించకుండా మిషన్‌భగీరథ కాంట్రాక్టర్ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్‌భగీరథ కార్మికులు సాయిచంద్, శ్రీను, శివ, పవన్‌రెడ్డి, సురేష్, దాస్, తాము, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా ప్రత్యేక చర్యలు

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల కళాశాల, పాఠశాల, ఏకలవ్య పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల యొక్క ఆరోగ్య రీత్యా అన్ని జాగ్రత్తలు తీసుకొని వారి యొక్క చదువుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడానికి సకాలంలో పౌష్టికారమైన ఆహారం అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు బుధవారం ఐటిడిఏ సమాశం మందిరంలో గురుకులాలకు వివిధ సరుకులు సరఫరా చేస్తున్న టెండర్ దారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాలకు సరఫరా చేస్తున్న టెండర్‌దారులు సకాలంలో పండ్లు,



కూరగాయలు, గురుకులాలు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లు, గుడ్లు, మాంసం, కోడి మాంసం, వెరైటీగా విద్యార్థులకు సమయానుకూలంగా అందే విధంగా సరఫరా చేయాలని, సరఫరా చేసే వస్తువులు నాణ్యతను పాటించాలని, ప్రిన్సిపాల్ నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, సరఫరా చేసే వస్తువుల విషయంలో సంబంధిత ప్రిన్సిపాల్‌లు నాణ్యతను గమనించి తీసుకోవాలని, ఎవరైనా టెండర్ దారులు నాసిరకమైన వస్తువులు సరఫరా చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాగే కళాశాల పాఠశాలల్లో శానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సంబంధిత సరఫరా చేసే ఏజెన్సీ దారులు నాణ్యతను పాటించకపోతే వారిని బ్లాక్లిస్టులో పెడతామని, ఇంకా ఎక్కడ టెండర్ వేయకుండా చేయడం జరుగుతుందని అన్నారు. గ్యాస్ సరఫరా చేసే టెండర్ దారులు గ్యాస్ విషయంలో మాకు చాలా నష్టం వాటిల్లుతుందని ఆర్సీఓ దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని పిఓ దృష్టికి తీసుకుని వెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, గురులం పర్యవేక్షకుడు కృపార్జున, టెండర్ దారులు పాల్గొన్నారు.

## ఇంటికో మనిషి .. ఊరికో బండి .. కదలిరండి

### -టిఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

డిశంబర్ 29న ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభకు ఇంటికో మనిషి .. ఊరికో బండి చొప్పున లక్షలాదిగా తరలిరావాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో తెలంగాణ ఆదివాసీ, గిరిజన సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సీపీయం అనుబంధం) ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, బి.వెంకట్, డా.మిడియం బాబురావు పాల్గొననున్నారని, వ్యవసాయ



కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళుటకు ఈ మహాసభ ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మికులకు కూలీ రూ.600లు చెల్లించాలని, కనీస వేతన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని, 2016 నుండి ఆగిపోయిన తునికాకు కార్మికులకు బోనస్ విడుదల చేయాలని, అర్హులైన పేదలందరికి కొత్తరేషన్‌కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లక్షలాదిగా కార్మికులు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ప్రసాద్, ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, సోందె వీర్రాజు, శీలం రమేష్, పెనుబల్లి హరీష్, తెల్లం భద్రయ్య, అపకా శంకర్, కామయ్య, నాగేశ్వరరావు, రామారావు, కుంజా బాలు, పాల్గొన్నారు.

## పిఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో మూడు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు బుధవారం ప్రారంబించారు. మండల పరిధిలోని నర్సాపురం, ములకపాడు, ఆర్లగూడెం సెంటర్‌లలో ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంబించి వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు తాము పండించిన పంటలను దళారులకు తక్కువ రేటుకు అమ్మకుండా ప్రభుత్వం మద్దతు ధర అందిస్తున్న కొనుగోలు కేంద్రాల వద్దే అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వర్సా శివరామకృష్ణ, పాయం సునీత, పిఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, పీఏసీఎస్ సీఈవో ముత్తయ్య, డైరెక్టర్‌లు బొల్లి వెంకటరావు, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, పాయం చలపతి, ఎంపీటీసీలు మడకం రామారావు, సోడె తిరుపతిరావు, ఆర్లగూడెం ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజకీయాల్లోకి కేసీఆర్ అడుగుపెట్టడం శుభసూచికం

### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:

భారత రాజకీయాల్లోకి సీఎం కేసీఆర్ అడుగుపెట్టడం శుభసూచికం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం ఢిల్లీలోని సర్ధార్ పటేల్ రోడ్డులో నూతనంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం, రాజ్య శ్యామల యాగం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నూతనంగా వసంత్ విహార్‌లో నిర్మాణంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ రైతులకు అండగా ఉండే సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి చాలా అవసరం అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందన్నారు. తెలంగాణలో 75 ఏళ్లల్లో జరగని అభివృద్ధి ఈ 8 ఏళ్లలో జరిగిందన్నారు. బీఆర్ఎస్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు.



# ఈ నెల 17,18వ తేదీలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూస్

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : స్థానిక రామాలయం సెంటర్‌లోని విలేకరుల సమావేశంలో ఈ నెల 17,18వ తేదీలలో ఖమ్మం బద్రాద్రికొత్తగూడెం జిల్లాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూస్ జరుగుతున్నాయిన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వాక్ ఇన్ ఇంటర్వ్యూ స్థానిక ఖమ్మం బైపాస్ రోడ్డు, నూతన బస్టాండ్ సమీపంలో శ్రీరామాంజనేయ ఫంక్షన్‌హాల్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సెల్ఫ్ స్టీరింగ్, కార్పొరేట్ కంపెనీ వారిచే ఉద్యోగ అవకాశాల కల్పన జరుగుతుందని పేఋర్కొన్నారు. ఈ నెల 17,18వ తేదీల్లో ఇంటర్వ్యూలు కలవని, ఇంటర్ నుండి పీజీ వరకు జోనల్ హెడ్ ఉంటాయన్నారు. దినేష్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌పి



రామాలయం ప్రాంగణంలో శ్రీరామాంజనేయ ఫంక్షన్ జార్ నందు ఈ ఇంటర్వ్యూయ నిర్వహించబడునని తెలిపారు. అనంతరం ఉదయం 10గంటల నుండి 5గంటల వరకు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దినేష్, క్రాంతికుమార్, అబ్బాస్, భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నాగినేనిప్రోలు పంచాయతీ పాఠశాలను సందర్శించిన బిఎంఎస్ బృందం

## -విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): మండలంలోని నాగినేనిప్రోలు పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐటీసీ అనుబంధ సంస్థ భద్రాచలం మహిళా సమితి(బిఎంఎస్) సహకారంతో స్థానిక సర్పంచ్ భూక్యా శ్రావణి సమక్షంలో స్థానిక విద్యార్థులకు విద్యా వనరుల, ఆట వస్తువులు, స్వచ్ఛత, పరిశుభ్రతకు సంబంధించిన శానిటరీ న్యాప్కిన్స్ తదితర సంబంధిత వనరులను సమకూర్చారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ప్రతినిధులు, మహిళలు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో నైపుణ్యం కలిగేలా నాణ్యతమైన విద్యను అందిపుచ్చుకునేల




ప్రయత్నం చేయాలని, విద్యతోపాటుగా మానసిక ఉల్లాసానికి క్రీడలు సైతం మనజీవితంలో భాగంగా అలవరుచుకోవాలని, విద్యార్థి జీవితం నుండే స్వచ్ఛత, పరిశుభ్రత విషయాలపై అవగాహన కలిగియుండాలని, పలు విద్యాభివృద్ధి విషయాలపై సూచన ప్రాయంగా తెలియచేశారు. భద్రాచలం మహిళా సమితి ప్రతినిధులు, వైస్ ప్రెసిడెంట్ సునీతామహంతి, సెక్రటరీ రేష్మా గోవిందప్ప, ఐటీసీ, పీఎస్‌పీడీ చీఫ్ మేనేజర్ చెంగల్‌రావు, బిఎంఎస్ సభ్యుల బృందం, పంచాయతీ ఉప సర్పంచ్ యూస్నీ, పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు చైతన్య యాత్రలు

## 19న వేములవాడలో ప్రారంభం
## భద్రాచలంలో ముగింపు
## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య

ఖమ్మం, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మున్నూరుకాపు చైతన్య యాత్రలు నిర్వహించబోతున్నామని ఈ నెల 19న వేములవాడలో యాత్ర ప్రారంభించి భద్రాచలంలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య బుధవారం ప్రకటించారు. ఖమ్మం



ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మున్నూరు కాపులను చైతన్య వచ్చేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీ కులాలలో 54శాతం శాతానికి గాను 23శాతం మున్నూరుకాపులు ఉన్నాయని, అన్ని రంగాల్లో తమ కులస్తులను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరుకాపు సభను రాజకీయాల కతీతంగా హైదరాబాదులో గర్జన సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మున్నూరు కాపులను ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 5వేల కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మున్నూరుకాపుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. హైదరాబాదులో నిర్వహించే గర్జన సభకు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, కదాస్ నర్సయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి చావట్ల మురళి, కొర్రా లక్ష్మణ్, మేకల బిక్షమయ్య, మరిశెట్టి వెంకటేశ్వరరావు, సూర్యప్రకాష్‌రావు, టౌన్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో "భరోసా" అవగాహన సదస్సు

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా కేంద్ర నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకి అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు లైంగిక దాడులు, వేదింపుల నుంచి రక్షణ పొంది విషయాలను వివరించారు. ఈ సందర్భంగా భరోసా అడ్మినిస్ట్రేషన్ నిర్వాహకులు రాజకుమారి మాట్లాడుతూ.... సమాజంలో మైనర్ బాలికలు, మహిళలపై లైంగిక శారీరక, మానసిక వేధింపులు, దాడులు నానాటికి అధికమౌతున్నాయన్నారు. బాధితులు తమపై



జరిగిన దుశ్చర్యలను ఎవ్వరికి చెప్పుకోలేక మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటు చేసుకుంటా యన్నారు. బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వేదింపులు ఎదుర్కొనేవారు 100, 181, 1098, నెంబర్లకు ఫోన్ చేసి తమ సమస్యను తెలియజేసినత పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితులపై తగు చర్యలు చేపడతారన్నారు. చాలా ఘటనల్లో యువకులు, మహిళలు, కుటుంబీకులు, రక్త సంబందికులు, బంధువుల నుంచే బాధితులు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటునట్లు పలు అధ్యయనాల్లో తెలిందన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మధ్యమాలకు దూరంగా ఉండడం ఉత్తమమన్నారు. వేరేవరైనా వేధింపులకు గురౌతున్న విషయం దృష్టికి వచ్చినా ఆ విషయాన్ని పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీఆర్ నాగేంద్రకుమార్, నీలిమా ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# 26వ డివిజన్‌లో స్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :



26 డివిజన్‌లోని కాజీపుర స్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా తడి, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్, పునుకొల్లు నీరజ, పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు. పచ్చదనం, పరిశుభ్రత అదే విధంగా పరిశీలన పరిశుభ్రత గురించి పిల్లలకు అవగాహన కల్పిసూనత వారి ప్రతిరోజు దినచర్యలో స్వచ్ఛతకు కొన్ని గంటలు కేటాయించాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు పాటుపడాలని శుభ్రత సాధించే విధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కళ్ళు విధిగా ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీ వాహనాలు అందించవల్సిందిగా కోరారు. సేకరించిన తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా తయారుచేసి హరితహారం మొక్కలకు, కేజీ రూ. 10చొప్పన మున్సిపాలిటీ వారి అమ్మె విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీంతోపాటు పొడిచెత్తను రీసైకిల్ పంపే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# మిలాన్ హార్డ్వేర్, ప్లైవుడ్ అండ్ గ్లాసెస్ ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :



ఖమ్మం నగరంలోని 22వ డివిజన్ ముస్తాఫా నగర్ నందు ప్రొప్రైటర్ బగ్గరం దేవాసి నూతనంగా ఏర్పాటు చేసిన మిలాన్ హార్డ్వేర్ ప్లైవుడ్ అండ్ గ్లాసెస్ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో పాటు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్, బచ్చు విజయ్‌కుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, కార్పొరేటర్ పల్లా రోసిలిన, మాజీ కార్పొరేటర్ గాజుల వసంత, మంత్రి పీఏ చిరుమామిళ్ళ రవికిరణ్, సుడా డైరెక్టర్ వీరునాయక్, సీనియర్ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ నరాంబ్రహ్మం, సైదరావు, పరమేష్, మిలన్ హార్డ్వేర్ ప్లైవుడ్ గ్రాసెస్ బంధుమిత్రులు చైనిసింగ్ గోపాల్‌సింగ్, సురేందర్‌సింగ్, దేవిసింగ్ జిత్తుసింగ్, దీప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు గోసంగి వెంకటేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : మండల పరిధిలోని పర్ణశాల గ్రామానికి చెందిన కళాకారుడు గోసంగి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడు వెంకటేశ్వరరావు కుమారుడు పర్ణశాల గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండడంతో ఆ కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు బుధవారం పరామర్శించాడు. మృతుడు వెంకటేశ్వరరావు దశదిన కర్మలకు హాజరైన వెంకట్రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి వెంకటేశ్వరరావు మృతికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి

**-మణుగూరు డిపోను సందర్శించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రభులత**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:

ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలని, సంస్థ లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయాలని ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్తేరు ప్రభులత అన్నారు. ఆమే బుధవారం మణుగూరు ఆర్టీసీ డిపోలో 2వ రోజు తనిఖీలో భాగంగా డిపోల్లో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం సురక్షా బస్టాండ్, కార్గో పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం టి.స్వామి, అసిస్టెంటు మేనేజర్ కనకదుర్గ, సూపరింటెండెంట్ సత్యనారాయణ, మూర్తి, జీఎన్ రావు, కేఎస్ రావు, సుధాకర్, బి.సైదులు, పీవీ రెడ్డి, రాంబాబు, రాందన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పర్యటించిన బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:



మణుగూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విఠల్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న క్లీన్ మణుగూరు పనులు పరిశీలించారు. పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, బాబ్‌జానీ, కొర్లకుంట అప్పారావు, విక్రమ్, వెంకన్న, కోటేశ్వరరావు, సదానందం, కుమారస్వామి, రవిప్రసాద్, సృజన్, నరేష్, సత్యనారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట పంచాయతీని సందర్శించిన జెడ్పీ డిప్యూటీ సీఈఓ

అశ్వాపురం,డిసెంబర్14,ప్రభాతవార్త.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి గ్రామ పంచాయతీల తనిఖీలలో భాగంగా బుధవారం మొండికుంట పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, వైకుంఠ ధామం, నర్స రీ, డంపింగ్ యార్డు, ప్రకృతివనం, ప్రభుత్వ కార్యాల యాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారులపై ధాన్యం అరబోస్తే చర్యలు

**-సిఐ రాజగోపాల్**



పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు తాము పండించిన వరి ధాన్యంను ప్రధాన రహదారులపై ఆరపెట్టవద్దని ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజగోపాల్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా రైతులు ప్రధాన రహదారిపై ధాన్యం ఆరబెట్టి వాహనాల ప్రమాదానికి కారణమైనట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలోని పంచాయతీలో స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి రైతులు రహదారులపై ధాన్యం ఆరబెట్టకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా పినపాక నుండి కరకగూడెం వెళ్ళే ప్రధాన రహదారిపై రైతులు రహదారులపై ధాన్యం ఆరబోయవద్దని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని తమ పోలలలోనే అరబెట్టుకోవాలని సూచించారు. రైతులు రోడ్లు ప్రమాదాలను అరికట్టడానికి తీసుకొనే చర్యలలో భాగంగా తమకు సహకరించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ హిందు దర్మం విశిష్టత తెలుసుకోవాలి

**-పీఠాధిపతులు కమలానంద భారతిస్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:



ప్రతి ఒక్కరు హిందు దర్మ విశిష్టతను తెలుసుకోవాలని అందుకు అనుగునంగా అడుగులు వేయాలని పీఠాధిపతులు కమలానంద భారతిస్వామి అన్నారు. ఆయన బుధవారం విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని శ్రీకృష్ణ మందిరం సందర్శించి, ప్రవచనం నిర్వహించారు. హిందు దర్మ ప్రతిష్టాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, హిందువులైన ప్రతి ఒక్కరు హిందు దేవాలయాలు దర్శించుకోవాలన్నారు. అనంతరం శ్రీకృష్ణ మందిరాల విశిష్టతను వివరిస్తూ బాలవికాస కేంద్రాలను ప్రారంభించి విద్యార్థులకు భగవద్గీత పోటీలు నేర్పించాలన్నారు. ఆత్మానంద గిరిస్వామి, విశ్వహిందు పరిషత్ జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వల్లభనేని నాగేశ్వరరావు, సందుపట్ల నారాయణరెడ్డి, ఇంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, రాంగోపాల్, తిరుపతి, విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

అశ్వాపురం,డిసెంబర్14,ప్రభాతవార్త.

ప్రజలకు ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం రీజనల్ మేనేజర్ ప్రభులత తెలిపారు. బుధవారం మొండికుంటలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజలతో 90యేండ్లుగా మమేకమై వుందని, 10వ తరగతిలోపు విద్యార్డులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, వికలాంగులకు 50శాతం రాయితీలో బస్సు పాస్‌లు అందజేస్తున్నామని, తీర్థయాత్రలకు 10శాతం రాయితీ ఇస్తున్నామని, సరుకుల రవాణాకు కార్గో సర్వీసు, ప్రజల అవసరాలను తీర్చేందుకు సిద్ధంగావున్న ఆర్టీసీని ఆదరించాలని కోరారు. సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయ ంలో ప్రజలు ఆర్టీసీకి దూరమైనారని తిరిగి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కమటం నరేష్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, సూపరింటెండెంట్ మూర్తి సుధాకర్, మణుగూరు డిపో మేనేజర్ టి. స్వామి, కార్గో డీఎంఈ బి సైదులు, డీఐ పివి రెడ్డి, కెఎస్ నారాయణ, మొండికుంట కార్గో ఏజెంట్ నిదానపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ బాలికల పాఠశాలలను సందర్శించి విద్యార్థుల భోజన మోనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా అందజేసిన దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అమరారం ఎంపీటీసీ కాయం శేఖర్, అమరాం సర్పంచ్ మోగిలిపల్లి నరసింహారావు, వార నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వార్ రూం పై దాడి అప్రజాస్వామికం

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన**

**కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం**

ఖమ్మం, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :



కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకే కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పై దాడి చేయించారని, జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కొనుగోలు కార్యాలయంపై దాడికి నిరసనగా టీపీసీసీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయాలు తీసుకుని అక్కడి నుండి వాటిని అమలు చేసే కార్యాలయం అలాంటి వార్ రూంలోకి పోలీసులుదౌర్జన్యంగా ఏలా ప్రవేశిస్తారని ప్రశ్నించారు. సునీల్ కొనుగోలు వ్యూహాలతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదనే స్వార్దంతో తనపై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రశ్నించే వారిపై దాడులకువ పాల్పడడం కేసీఆర్‌కు పరిపాటి అయిందని మండిపడ్డారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ వార్ రూం తమ పార్టీకి దేవాలయంతో సమానమని, అలాంటి కార్యాయలంపై పోలీస్ డ్రెస్‌లో ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం అనైతికమని అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారి గొంతు నొక్కడం, దాడి చేయడం టీఆర్ఎస్ ప్రభుత్వ ఏజెండాగా మారిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు జరిగేదంత చూస్తున్నారని కేసీఆర్‌కు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో, దేశంలో భావ ప్రకటన స్వేచ్చ హక్కును కాలరాస్తున్నారన్నారు. ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి విమానాల కొనుగోలు చేసి బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ కుటుంబొం ఢిల్లీ షికారులు చేస్తుందని ఆరోపించారు. ‌ ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, జిల్లా కాంగ్రెష్ నాయకులు తోటకూర రవిశంకర్, మద్ది వీరారెడినడ, బోజెడ్ల సత్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చాలి

**పట్టణంలో చెత్త వేరిన కలెక్టర్ , ఎమ్మెల్యే**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

చెత్త రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఇల్లెందును తీర్చి దిద్దాలని ఇల్లెందు





ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గత 29 రోజులుగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు బుధవారం వినూత్నంగా పారిశుద్ధ్య కార్మికుల దుస్తులు ధరించి ఎమ్మెల్యే హరిప్రియ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలిలు రహదారి వెంట చెత్త ఏరివేశారు. ముందుగా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని, నిషేధిత ప్లాస్టిక్ వాడటం, అమ్మకం చేయడం మానాలని అన్నారు. తడిచెత్త, పొడి చెత్త వాహనంలోనే



వేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణవేణి, సీఐ రాజు, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. భాజపా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకై ఇచ్చిన మాటపై కట్టుబడి ఉండాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణకు సమ్మతమేనని కేంద్రానికి సైతం లేఖ రాసిందని వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు సైతం ఎస్సీ వర్గీకరణ బిల్లుకై కేంద్రంపై ఒత్తిడి తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చీరునోల బాలరాజు, ఉపాధ్యక్షులు గుండా రమేశ్, జిల్లా అధ్యక్షులు మేకల



శ్యామ్, సహాయ కార్యదర్శి మచ్చ ప్రదీప్, కొత్తగూడెం నియోజకవర్గ ఇంఛార్జీమల్లారపు శ్రీకాంత్, కాశిపాక అజయ్, దేశపాక మురళీకృష్ణ, బొజ్జా రాణి తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఆచూకీకై మహిళ ఆత్మహత్యాయత్నం

**మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా సంఘటన**

*మధిర, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*

తన భర్త తనను కాకుండా మరో మహిళతో వెళ్లిపోయాడని అతని ఆచూకీ తెలిపి న్యాయం చేయాలంటూ ఓ మహిళ బుధవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మధిర పట్టణానికి చెందిన జయలక్ష్మీ అలియాస్ జయ (35) రాయపట్నం గ్రామానికి చెందిన మన్నె అరవిందు అనే వ్యక్తితో కొంతకాలం నుండి జీవిస్తుంది. కాగా కొద్ది రోజుల క్రితం సదరు అరవిండ్ వేరే మహిళతో సంబంధాన్ని నేర్పుతూ ఆమెతో వెళ్ళిపోయాడని జయ రెండు రోజుల క్రితం మధిర పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు ఆమె ఇచ్చిన సమాచారం మేరకు అరవింద్ ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అతని కుటుంబ సభ్యులను పిలిపించి విషయాన్ని వెల్లడించి



అతను ఎక్కడున్నా స్టేషన్‌కు తీసుకురావాలని పోలీసులు ఆదేశించడం జరిగినట్లు తెలిసింది. రెండు రోజుల్లో తాను స్టేషన్‌కు వస్తానని అరవిందు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా తాను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు తాత్సారం చేస్తున్నారంటూ బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాది అయిన జయ పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి యత్నించింది. విషయాన్ని గుర్తించిన స్థానికులు రోడ్డుపైన ప్రయాణిస్తున్న పాదచారులు హుటాహుటిన ఆమెను ఆటోలో సమీపంలో ఉన్న మధిర ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు శ్రీనివాస్ ఆమెను పరీక్షించి చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆయన తెలిపారు. కాగా జయకు గతంలోనే వివాహం అయి మైనార్టీ తీరిన పిల్లలు కూడా ఉన్నాడని, భర్తను వదిలిన ఈమె కొంత కాలం క్రితం నుండి అరవిండ్ అనే వ్యక్తితో ఉంటుందని, ఈమెకు సంబంధించి మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో 3కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సోమ సతీష్‌కుమార్ తెలిపారు.

## మధు పూర్వ విద్యార్థులు చేయూత

*వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:*

మధు విద్యాలయం పదో తరగతి పూర్వ విద్యార్థులు మధు విద్యాలయం మిలీనియం బ్యాచ్(ఎంఎంబి) ఉపాధ్యాయులు విన్నపం మేరకు ఖమ్మం అర్బన్ మండలం సీతారాంపురంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు బూట్లు అందించారు. షేక్ షరీఫ్, గుండెబోయిన ప్రవీణ్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు, పూర్వ విద్యార్థి గ్రూప్, మధు విద్యాలయం మిలీనియం బ్యాచ్ తరపున అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందించిన కేతినేని హారిక, నున్నా కోటేశ్వరరావు, కనిగంటి రవి, తొండపు



నరేష్‌కు, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్య భూమిక పోషించిన మిట్టపల్లి విజయ్‌కు మిత్రబృందం తరపున కృతజ్ఞతలు తెలిపారు.




## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఎఈ రమేశ్

*గుండాల, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :*

ఉమ్మడి మండలంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎఈ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాచనపల్లి నుండి మామకన్ను సబ్‌స్టేషన్ వరకు 33కేవీ లైన్‌లో నూతన స్తంబాలు లైన్ మరమ్మత్తులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనులు జరుగుతున్న నేపద్యంలో గుండాల, ఆళ్ళపల్లి మండలాలకు విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## పాత్రికేయుడికి ఆర్థిక సహాయం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

అనారోగ్యంతో బాధపడుతున్న ఇల్లెందు మెట్రో ఈవినింగ్ ఆర్‌సి ఇంఛార్జీ విజ్ఞాన్‌ను ఇల్లెందు ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఇటీవలే హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స చేయించుకుని వచ్చిన విజ్ఞాన్‌ను ఇల్లెందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేశ్, పాత్రికేయులు అన్నారపు వెంకటేశ్వర్‌రావు, ప్రసాద్, మాటేటి మధు, సురేశ్, రాజేశ్, నందు, రవి, కిరణ్ పాత్రికేయుడి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజా వ్యవస్థలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి వార్తల రూపంలో తెలియజేస్తూ ప్రజా సేవలో నిస్వార్థంగా పనిచేసే పాత్రికేయులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వందలాది మంది చికిత్స కోసం వస్తుంటారని అందులో అత్యవసర కేసులకు సంబంధించి ఖమ్మం, కొత్తగూడెం వెళ్లేందుకు 108 వాహనం అందుబాటులో ఉన్నప్పటికీ హైదరాబాద్, వరంగల్ వంటి దూరప్రాంతాలకు అంబులెన్స్ సౌకర్యం లేదని వెంటనే సదుపాయం కల్పించాలని తెరాస యువజన విభాగం అధ్యక్షులు మెరుగు కార్తీక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియకు వినతి పత్రాన్ని అందించి సమస్యను వివరించారు. ఇల్లెందు నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు వివిధ మండలాల నుంచి నిత్యం అత్యవసర కేసులు వస్తున్న తరుణంలో వారిని హైదరాబాద్, వరంగల్ లాంటి ప్రాంతాలకు పంపించే అంబులెన్స్ సదుపాయం లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలను ఆధునికీకరించిన చేతులతోనే పేద ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అంబులెన్స్‌ను సైతం ఏర్పాటు చేయాలని కోరారు.

# రోడ్డుపై బైఠాయించిన తాటి-కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



__దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ మండలంలోని మందలపల్లి జాతీయ రహదారిపై పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎత్తి చూపుతున్నందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం కొందరు పోలీస్ అధికారుల ద్వారా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్యాలయంపై రాత్రి తనిఖీల పేరుమీద దాడిచేసి అక్కడున్న సిబ్బందిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉందికదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రంలో లేని సాంప్రదాయాలను ప్రవేశపెట్టి ప్రజాస్వామ్య గొంతుని నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అనగదొక్కడానికి కొత్త విధానాలను తెరాస ప్రవేశ పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ వెంకటరెడ్డి, అంకత మల్లిఖార్జునరావు, హరిబాబు, రాంబాబు, దయాకర్, కృపాకర్, నర్సింహారావు, కన్నయ్య, రామకృష్ణ, దేవరాజ్, వేణు, వసీం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్‌లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



__అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:__ మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం కాలనీలో పునాది దశలోనే నిర్మాణం ఆగిపోయిన డబుల్‌బెడ్‌రూమ్ గృహాలను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు. మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు మాట్లాడుతూ గతంలోని శాసనసభ్యులు శంకుస్థాపన చేసి పునాదిలో వదిలేశారని ఇప్పుడు ఉన్న స్థానిక శాసనసభ్యులు వీటి నిర్మాణం గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూమ్ గృహాల చుట్టూ పిచ్చిమొక్కలను దర్శనమిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆప్షన్ సభ్యులు వగ్గెల పూజ, ఎంపిటిసి వగ్గెల అనసూయ, బూసి పాండు, మరియమ్మ, దేవరాజ్, రాజశేఖర్, బండారు మహేష్, కనకదుర్గ, శ్రీను, వెంకటరమణ, దుర్గారావు, శివ, అన్వర్ పాల్గొన్నారు.

# విజయ పాల డైరీ వర్కర్ మృతి





__కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ చికిత్స పొందుతూ విజయపాల డైరీ వర్కర్ మృతిచెందిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాలలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. పులి నాగేశ్వరారవు (53) విజయ డైరీలో వర్కర్‌గా పనిచేస్తున్నారు. ట్యాంక్ శుభ్రం చేస్తుండగా గత నెల 1వ, తేదీన పైపు లీకై యాసిడ్ పడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా హస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె కలరు. కుటుంబ యజమాని మృతితో వారు బోరున విలపించారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమార్తె ఉమా స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జెడ్.ఆదినారాయణ తెలిపారు. కాగా మృతదేహానికి కుటుంబీకులు, బంధువులు కన్నీటితో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు , అభిమానులు, మహిళలు, యువజనులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని విజయడైరీని వారు కోరారు.

# ముగిసిన అయ్యప్ప భక్తుల నిత్యాన్నదానం

### గురుస్వాములు, ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

__కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల పాటు నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. అత్యంత వైభవంగా గ్రామస్తుల సమక్షంలో చివరిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిత్యాన్నదనాం ముగింపు వేడుకల్లో పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లుస్వామి, కామ వెంకటేశ్వర్లుస్వామి, భాగం రామారావుస్వామి, కన్నమాల రాంబాబు స్వామి, బంజారా వెంకన్నస్వామి, దుంపటి ఉపేందర్‌స్వామిల అధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప భక్త మండలికి సహకరించిన ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి పీఠం గురుస్వాములు ఘనంగా సన్మానించారు. ఈ ముగింపు వేడుకలలో గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, ఎంపీటీసీ విజయలక్ష్మిరాజు, రామకృష్ణాపురం సర్పంచ్ జర్పల రామారావు, భాగం రామారావు, భూక్యా లాలు, కోటగిరి రాము, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, నాగుబండి హన్మంతరావు, అయ్యప్ప భక్తమండలి పీఠం స్వాములు తాతా నరేష్‌స్వామి, మురళజస్వామి, రాజేష్ స్వామి, మురళిస్వామి, రాజేష్ స్వామి, రవి స్వామి, నిఖిల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.





## ధనుర్మాస ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

__మేళ్ళచెరువు డిసెంబర్ 14 ప్రభాతవార్త__ స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం జరిగిన ధనుర్మాస ఉత్సవముల కమిటిసభ్యుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు మాట్లాడుతూ ఈనెల 16వతేది నుండి జనవరి 15వ తేది వరకు 30రోజుల ధనుర్మాస ఉత స్వాలకు భారీ ఏర్పాట్లు చేశామని, గ్రామ ప్రజలంతా ప్రతిరోజు ఉత్సవ కార్య క్రమాలలో పాల్గొని దైవానుగ్రహం పొందాలని కోరారు. ప్రతిరోజు తెల్లవారుజామున 4గంటల నుండి ఉదయం 7 గంటల వరకు దైవనామస్మరణ, భజనలు, అభిషేకములు, గుడిసేవలు ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి రా త్రి 9 వరకు కుంకుమపూజలు, దైవనామస్మరణలు, భజనలు, అభిషేకములు, పల్లకీసేవలు, ప్రతినిత్యం 30 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు.




## జిసిసి హమాలీల నిరవధిక సమ్మె



__దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ పలు సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. బుధవారం జిసిసి కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సివిల్ సప్లయ్ జిసిసి కార్మికులకు పెరిగిన ఎగుమతి దిగుమతి రేట్లు ఇవ్వాలని, ఏరియల్స్ చెల్లించాలని, కార్మికులకు బోనస్ రూ.10వేలు ఇవ్వాలని, నాల్గొవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన రేషన్, కిరాణా సరుకులను పేదలకు అందించడంలో హమాలీలు శ్రమ మరువలేనిదని అన్నారు. ఎగుమతి, దిగుమతి రేట్ల అగ్రిమెంట్ గత ఏడాది పూర్తి అయిన తరువాత మరలా ఒప్పందం సివిల్ సప్లయ్ అధికారులతో చేసుకోవడానికి 8నెలలు దశల వారీగా ఆందోళన నిర్వహించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. కార్మికులతో అనేక సమస్యలపై ఒప్పందం చేసుకొని నాలుగు నెలలు గడుస్తున్నా ఆ ఒప్పందాలను అమలు చేయడంలేని కారణంగానే సమ్మెలోకి వెళ్ళడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భోగి సత్యం, కొప్పుల శ్రీను, కూతాటి శ్రీను, నర్సయ్య, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కథల పోటీల్లో స్థానిక విద్యార్థికి బహుమతి



__అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ జాతీయ స్థాయిలో సాహితి కిరణం హైద్రాబాద్, సూర్య సాహిత్య వేదిక కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల కథల పోటీల్లో అశ్వారావుపేటకు చెందిన బాల కథకుడు సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమారాచార్యులుకు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ మేరకు బుధవారం సాహితికిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు ఫలితాలను ప్రకటించారు. ప్రముఖ కథా రచయిత కూర చిదంబరం న్యాయనిర్ణేతగా నిర్వహించిన ఈ పోటీల్లో సాత్విక్ రాసిన అపకారికి ఉపకారం అనుకథ రూ.1000ల బహుమతిని గెలుచుకుంది. తన కుమారుడికి జాతీయ స్థాయిలో బహుమతి లభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రభాకరాచార్యులు అన్నారు. సాత్విక్‌కు బహుమతి లభించడం పట్ల మండల విద్యాశాఖ అదికారి పి కృష్ణయ్య, పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నాయకుల సంబురాలు



__అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రాజదాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర సమితిని, తెలంగాణ భారత సమితిగా మర్చుతూ నామకరణం చేసిన నేపధ్యంలో అశ్వారావుపేటలో తెరాస శ్రేణులు సంబురాలు చేశారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తెరాస టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, శ్రీనివాసరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, వెంకట నర్సయ్య, బజారయ్య, శ్రీను, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చాలని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అందరికి అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామక్రిష్ణ, సిపిఐ నాయకురాలు బానోతు విజయబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు. బుధవారం వైరా తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు,



కార్పొరేట్ వ్యవసాయానికి పెద్ద పీఠ వేసూనత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఏర్పాటు, ఇళ్ళ స్థలాల కేటాయింపు, పింఛన్‌లు అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, కొండా రామక్రిష్ణ, మూట కొండా, పఠాన్ కరీముల్లా, బట్టు లక్ష్మయ్య, మోదుగు వెంకటి, శివ, దొబ్బల క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:

కాంగ్రేస్ పార్టీ సోషల్ మీడియా ప్రచార కార్యాలయంపై దాడిని నిరసిస్తూ వైరాలో కాంగ్రేస్ ఆఫీస్ ఎదురుగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ప్రశ్నించే వారిని రకరకాలుగా వేధిస్తూ పోలీస్ వలయంతో దాడులకు పాల్పడుతున్నారని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారని, సీజ్ చేస్తారని ప్రశ్నించారు. కార్యకర్తల జోలికి వచ్చి బెదిరిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కిసాన్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, యడ్లపల్లి వీరరయ్య, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, ఏదునూరి శ్రీను, ముత్యాల కోటేశ్వరరావు, బ్రహ్మరాశి హనుమంతరావు, పువ్వాళ్ళ రాము, కొమర్నేని కిరణ్, కర్నాటి రవి, పమ్మి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని పరిశీలించిన కాంగ్రేస్ బృందం



వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:

వైరా వ్యవసాయ మార్కెట్ నందు ఆరబోసిన ధాన్యాన్ని టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ కాంగ్రేస్ బృందంతో కలిసి బుధవారం పరిశీలించారు. మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వచ్చే వర్షాలను తట్టుకునే విధంగా వసతులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో పట్టాలు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కాంగ్రేస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, ఏదునూరి సీతారాములు, ఏదునూరి శ్రీను, కన్నెగంటి నగేష్, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, శీలం నాగిరెడ్డి, దుగ్గిరాల బాలస్వామి, బొర్రా గోవిందరావు, పల్లపు సతీష్, కొమర్నేని కిరణ్ పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

**వైరా :** వైరాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చెరుకూరి చలపతి ఆధ్వర్యంలో తెదేపా ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా తెదేపా పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. ఖమ్మంలో ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల గ్రౌండ్‌లో జరిగే చంద్రబాబునాయుడు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, తెలుగుదేశం సానుభూతిపరులు తరలిరావాలని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కష్టపడి ముందుకు పోవాలని, రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిలారు సురేందర్, మోత్కూరి వెంకటేశ్వరరావు, మెదరమెట్ల పూర్ణచందర్‌రావు, లోకవరపు అయ్యప్పచౌదరి, దామా శ్రీనివాసరావు, గుండాల గోవిందరావు, బండారుపల్లి భాస్కర్‌రావు, శ్రీను, కొమ్మినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించండి



కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 14

ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ నెరవేర్చాలని కోరుతూ బిజెపి నేతలు బుదవారం తాహశీల్దార్ లక్మీకి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకురాలు భూక్యా సుజాత, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్ యాదవ్‌లు మాట్లాడుతూ రైతులకు లక్షరూపాయల లోపు ఋణమాఫీ చేస్తామని తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అన్నారు. ఈ వ్యవసాయ సీజన్‌లో అధిక వర్షాలు, తుఫాన్ ప్రభావంతో రైతులు బారీగా ఆర్దికంగా నష్టపోయారని అన్నారు. కనీసం ఇచ్చిన హామీ అయినా అమలు చేయాలని డిమాండ చేసారు. ప్రజల అభివృద్ధిని విస్మరించి తెరాస నేతలు తమ స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రబుత్వం తెలంగాణాలో అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్‌మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## త్రాగునీటి పైప్‌లైన్‌ను ప్రారంభించిన చైర్మన్ జైపాల్



వైరా,డిశెంబర్14,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో లక్ష రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన త్రాగునీటి పైప్‌లైన్‌ను మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కమీషనర్ అనిత, వార్డు కౌన్సిలర్ సూర్యదేవర వింద్యారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ త్వరలోనే ప్రతి వార్డులో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరూ త్రాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం దిష్టిబొమ్మ దహనం



కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 14

రాష్టంలో కాంగ్రెస పార్టీని సిఎం కెసిఆర్ అణిచివేయాలనుకోవడం సరైంది కాదని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. కారేపల్లిలో బుధవారం వైఎస్ఆర్ విగ్రహం ముందు మండల పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసారు. కాంగ్రెస్ పారీ వ్యూహకర్త సునీల్ ఆఫీస్‌ను సీజ్‌చేస అరెస్ట చేయడాన్ని నిరసిస్తూ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌పాలనలోనే తెలంగాణ రాష్టంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. లక్ష రూపాయల లోపు రైతులకు ఋణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ ఋణమాఫీ రద్దు చేయలేదని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందనే ఆశాబావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్టీసెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు సురేందర్ మణియార్, షేక తాజుద్దీన్, తారాచంద్, వీరభద్రం, శ్రీనివాసరావు, చాంద్‌పాషా, ఈసం వెంకటేశ్వర్లు, వీరన్న పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి వారి ఆలయంలో అయ్యప్పల ఇరుముళ్లు



కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 14

సింగరేణి మండలం ఎర్రబోడు శ్రీసీతారామాంజనేయస్వామి వారి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వాముల ఇరుముళ్ల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా కమిటి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ కురసం సత్యనారాయణ, గ్రామ పెద్దలు ప్రారంబించారు. గత 41 రోజులుగా దీక్షాదారులైన అయ్యప్పల శబరి యాత్ర విజయవంతంగా జరగాలని సర్పంచ్ గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కడియాల రాజు, సాంబయ్య, సిద్దయ్యలు గురుస్వామలచే ఇరుముడిని తీసుకున్నారు. స్వాములు కొండయ్య, లాలు, రాము, లక్ష్మణ్, సర్వేశ్వరరావు, రామకృష్ణ, వెంకన్న కోటేశ్వరరావు,నగేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నిబందనలు పాటించకపోతే క్రిమినల్ కేసులు

కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 14

ఆటో డ్రైవర్లు నిబంధనలకు అనుగుణంగా ప్రయాణీకులను తీసుకెళ్లాలని,నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసా_్తమని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో బుదవారం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లడం వల్ల దానికి తోడు అతి వేగం ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. మండలంలో పలు ప్రాంతాలకు నడిచే ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణీకులు వెళ్తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందన్నారు. వాహనాలకు సరైన ధృవపత్రాలు ఉండాలని లేనిచో మొదట జరిమానా విదించి ఆపై వాహనాన్ని సీజ్‌చేయడమే కాకుండా జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్‌ధరించాలని ట్రాపిక్ నిబందనలు పాటిస్తూ ప్రయాణాలు చేస్తే బాగుంటుందని సూచించారు.

# సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీని ఆదరించండి : ఆర్టీసీ డిఎం

**సత్తుపల్లి, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి ఆర్టీసీ ఆదరించాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. బుధవారం సత్తుపల్లి మండల పరిధిలోని పాకలగూడెం పంచాయతీలో సర్పంచ్ దుగ్గిరాల వాణి అధ్యక్షతన ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం యు. రాజ్యలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్లగా సురక్షిత సేవలందిస్తున్న ఆర్టీసీనీ ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆర్టీసీ ప్రజలకు అనేక రాయితీలు



అందిస్తుందని, ఉచిత బస్ పాస్‌లను 1వ తరగతి నుంచి 10వ తరగతి చదివే 18 సంవత్సరాల లోపు వారికి ఏడవ తరగతి చదివే 12 సంవత్సరాల లోపు వారికి అలాగే దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడినటువంటి బస్ పాస్‌లు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్ పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. సత్తుపల్లి నుంచి తిరుపతికి ప్రతి రోజు 3.గం. సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలకు రూ. 900, పిల్లలకు 480 అని వారం రోజులు ముందుగానే ఈ టికెట్ రిజర్వేషన్ చేయించుకోవాలని తెలిపారు. టికెట్ బుక్ చేసుకున్న వారు 300 అధనంగా చెల్లించినట్లయితే దర్శన టికెట్లు కూడా అందిస్తున్నట్లు ఆవమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎస్ఎం గద్దం శ్రీనివాసరావు, సిబ్బంది కిన్నెర, ఆనందరావు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవ చైతన్య సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సత్తుపల్లి, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ చేపడుతున్నటువంటి సేవలు అభినందనీయమని , నేటి యువత సంస్థ సేవలను గుర్తించి ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు కట్టా శివాజీ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని జలగం వెంగళరావ నగర్, గాంధీ నగర్ ప్రాంతాలలో నిరుపేదలకు చలి తీవ్రత ఎక్కువుగా ఉన్నందున నిరుపేద కుటుంబాలవారికి రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. డా. శివాజీ మాట్లాడుతూ నవ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ



చేపడుతున్నటువంటిసమాజ సేవను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్‌లు మాట్లాడుతూ సమాజానికి ఏ విధమైన సేవ ఎటువంటి సందర్భంలో అవసరమవుతుందో దానికి అనుగుణంగా స్పందిస్తున్నామని అన్నారు. మానవతా దృక్పధంతో ఇ టువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలనుకునే వారు 8897777223, 9703703708 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్‌లు గాదె నాగు, మైలమాల యేష య్య, బొల్లిబోగు సురేష్, చల్లారి కృష్ణయ్య, రాగం శ్రీనివాసరావు, జి. రాజ, మాదిరాఉ పుల్లారావు, గుడిపూడి సుధీర్, దాది సంధీప్, పాలకొల్లు శ్రీనివాసరావు, సాయి కళ్యాణ్, పాషా, ఉ పాధ్యాయులు ఐ. వెంకటేశ్వరరావు, నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ మ్యాప్‌తో సంబంధం లేకుండా పోడు భూములకు పట్టాలివ్వాలి

**పెనుబల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త** గూగుల్ మ్యాప్‌తో సంబంధం లేకుండా పోడు భూములకు పట్టాలివ్వాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ జిల్లా సమితి పిలుపు మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం



సమర్పించారు. ఈ సందర్భంగా సింగు నరసింహారావు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ళ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని, నూతన రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఇవ్వాలని, దళితబంధు, బిసి, గిరిజన బంధు ఇవ్వాలని, పిహెచ్‌సిలో బెడ్లు ఏర్పాటు చేయాలని, ధరణి పోర్టల్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, మండల నాయకులు పొదిల భాస్కర్, వి. శ్రీను, పి. పుల్లయ్య, పి. కిరణ్, యం. రమేష్, పద్మలక్ష్మి, సరియం నాగేశ్వరరావు తదితరులన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా




**కల్లూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ ఆధ్వర్యంలో కల్లూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, చిరు వ్యాపారులకు ఋణసౌకర్యం కల్పించాలని, మండల కేంద్రంలోని ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించి, పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని, అర్హులందరికి దళిత బంధు, బిసి బంధు, ఎస్టీ బంధు, పలు పథకాలు అమలుచేయాలని కోరుతూ నాయకులు డివిజనల్ పరిపాలన అధికారి వి.వి. శకుంతలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, రావు హరీష్, శ్రీనివాసరావు, కుటుంబరావు, షేక్ నవాబ్, పుల్లారావు, రాము, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ అధికారుల సంఘం అధ్యక్షునిగా వీరస్వామి

**కల్లూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త** మండల పంచాయితీ అధికారుల సంఘం అధ్యక్షునిగా వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి జరిగిన మండల పంచాయితీ అధికారుల సంఘ ఎన్నికలలో ఈయన ఏకగ్రీవ ఎన్నిక పట్ల మండల పరిధిలోని గ్రామపంచాయితీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం అభినందించారు. వీరస్వామి గత సంవత్సరం నుంచి కల్లూరు మండలంలో అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు, గ్రామపంచాయితీల పరిపాలన పాలనలో ముందుకు సాగించడంలో కృషిచేయడం, పారిశుద్ధ్య పనులు, పర్యవేక్షణ, ఇంటి పన్నుల వసూళ్ళలో ముందంజలో ఉంచడం, కార్యదర్శులకు సలహాలు, సూచనలు ఇచ్చి గ్రామాలను క్రమశిక్షణ పద్ధతిలో నడిపించడం చేస్తున్నారు. ఏకగ్రీవం గా ఎన్నిక కావడం పట్ల గ్రామాల కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం అభినందించారు.



## తులిశమ్మ మృతికి సండ్ర సంతాపం

**కల్లూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త** కల్లూరుకు చెందిన కాటేపల్లి తులిశమ్మ (85) మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కాటేపల్లి రజనీకాంత్, కిరణ్ బ్రదర్స్‌కు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, పాలెపు రామారావు, సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బోబోలు లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, రాచమళ్ళ జానకి కుమారి, నాగేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, సింగిశాల ప్రసాద్, పసుమర్తి రాంబాబు, పట్టణ ప్రముఖులు, నాయకులు తదితరులు ఉన్నారు.




## ఓసీ ఉద్యోగి కుమార్తెకు ఉన్నత చదువుకు రూ. 1లక్ష మంజూరు

**సత్తుపల్లి, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** పట్టణంలోని జేవీఆర్ ఓసీ నందు ఎలక్ట్రికలర్ ఫోర్మన్‌గా పనిచేస్తున్నటువంటి ఎండి మహ్మద్ అలీ కుమార్తె రుక్సానా ఉన్నత చదువుకోసం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆదేశాల మేరకు సెకండ్ సెమిస్టర్‌కు రూ.1 లక్ష మంజూరు చేయండం జరిగింది. అట్టి చెక్కును బుధవారం జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి మహ్మద్ అలీ కి అందజేయడం జరిగింది. పీవో వెంకటాచారి మాట్లాడుతూ మహ్మద్ అలీ కుమార్తె రుక్సాన ముంబైలో సీటు సాధించినందుకు గత ఏడాది మొదటి సెమిస్టర్‌కు రూ. 1 లక్ష ఇవ్వడం జరిగిందిదని, ఈ ఏడాది కూడా సెకండ్ సెమిస్టర్‌కు రూ. 1 లక్ష అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎస్ ఆర్. మూర్తి, ఫిట్ సెక్రటరీ కె. దేవదాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వాడకాన్ని అంచలంచెలుగా తగ్గించుకోవాలి

**సత్తుపల్లి, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సింగరేణి కోల్ మైన్స్ వైల్డ్ లైఫ్ ఎక్స్‌పర్ట్ దీపక్ రామాయణ్ ఆపర్చున్యుటిస్ ఫర్ రీసెర్చ్ కన్జర్వేషన్ ఆఫ్ లోకల్ బయోడైవర్సిటీ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూతాపం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్లాస్టిక్ వాడకాన్ని అంచలంచలుగా ఎలా తగ్గించుకోవాలని, గ్లోబల్ వార్మింగ్,, బయోడైవర్సిటీ యొక్క ప్రాముఖ్యత, అడవుల సంరక్షణ అనే వివధ అంశాలపై ఆయన ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగం అధిపతి శ్రీనివాస సరీన్, ఐక్యు ఏసి కో ఆర్డినేటర్ డా.విజయ్ కుమార్, సీహెచ్. శ్రీధర్, కె. రవి కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పంటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి
## పిఎం కిసాన్ పథకానికి నమోదు చేసుకోండి



**సత్తుపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాలలో పంటలను ఖమ్మం జిల్లావ్యవసాయ శాఖ అధికారిణి ఎం. విజయ నిర్మల బుధవారం పరిశీలించారు. మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో పంట కోత ప్రయోగాలను ఆమె పర్యవేక్షించి అనంతరం బేతుపల్లి, గంగారం రైతు వేధికలలో ఈకెవైసి జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ప్రధాన మంత్రి కిసాన్ సంయోన్ యోజన పథకంలో అర్హులైన రైతులకు నగదు జమ కావాలంటే వికెవైసి (ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్‌లకు లింకు)చేయించుకోవాలని ఆమె రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1 76 వేల 736 మంది ఈ పథకంలో లబ్ది పొందుతున్నారని, ఇందులో ఇంకా 26 వేల 515 మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకోలేదని, తక్షణమే చేయించుకోవాలని విజయ నిర్మల రైతులను కోరారు. ఈ కార్యమ్రకంలో సత్తుపల్లి ఏడిఏ యు. నర్సింహారావు, సత్తుపల్లి, వేంసూరు వ్యవసాయశాఖ అధికారులు వై. శ్రీనివాసరావు, పి. రాంమ్మోహన్, ఖమ్మం సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు స్వాతి, ఆశా జ్యోతి, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## పాలకులు హామీలు నెరవేర్చాలి : సీపీఐ



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు, పోడు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలన్నారు. రైతులకు పంట రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, బాణోత్ రాంకోటి, ఎండపల్లి శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల నాయకులు దండి రంగారావు, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

## రూ. 7లక్షల 40వేలు పలికిన సోలిపురం, బోయినపాడుల దర్గావేలం





**తిరుమలాయపాలెం,ప్రభాతవార్త :**

సోలిపురం (బోయపాడు) గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ జిల్లాలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన దర్గా 2023సంవత్సరానికి గాను దర్గా అబివృద్ధి పనులకై చేపట్టిన వేలంపాటలో సోలిపురం గ్రామం చెందిన నూనవత్ అశోక్ రూ. 7లక్షల 40వేలకు వేలంపాటను కైవసం చేసుకున్నాడు. ఈ వేలం పాటలో స్థానిక సర్పంచ్ అలావత్ జ్యోతి, శ్రీనివాస్ దర్గా మాజేవార్ ఎస్‌కే జాన్‌పాషా, మాజీ సర్పంచ్ ఎర్రనాగుల బాలు, మాజీ సర్పంచ్ సంఘం మల్సూరి పంది మమత, అంజయ్య తదితరులు వేలంపాటలో పాల్గొని పాట నిర్వహించగా సుమారు 36మంది సోలిపురం గ్రామానికి చెందిన వ్యక్తులు మనిషికి ఒక కంటికి రూ. వెయ్యి డిపాజిట్ గట్టి వేలంపాటలో పాల్గొనగా రూ. 5వేల నుంచి మొదలైన వేలంపట రూ. 7లక్షల 40వేలకు నావత్ అశోక్ వేలంపాటను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామస్తులంతా ముఖ్యంగా దర్గా అభివృద్ధి కోసం గ్రామాభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు ఆకునూరి శ్రీధర్, ఎర్రనాగుల కేసీయా, ఎర్రనాగుల పంతులు, మాజీ సర్పంచ్ పంది మమత, అంజయ్య, పంది రాములు, బానోత్ లింగ, బానోతు శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీఆర్పీ గోవర్దనా చారి మృతి





**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో సీఆర్పీ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోపాయిగూడెం స్టేజి వదనద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు గోపాయిగూడెం స్టేజి వద్ద స్కూలు విద్యార్థులను దింపుతుండగా వరంగల్ వైపు నుంచి వెలుతున్న లారీని హైదర్‌సాయిపేట గ్రామంలో ఫంక్షన్‌కు హాజరైన తన కారులో వస్తున్న సీఆర్పీ గోవర్ధనాచారి(40) లారీని ఓవర్టేక్ చేయబోయి ఆగి ఉన్న స్కూల్ బస్సును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సీఆర్పీతో పాటు బచ్చోడు గ్రామంలో నగల వ్యాపారం నిర్వహిస్తున్నాడని బచ్చోడు గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ సమాచారం తెలుసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా ఆయనకు భార్య ఉమ, కొడుకు బోది సాత్విక్, కూతురు నిధి ఉన్నారు. కుటుంబ సభ్యులు రోధిసునతనన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన్ మల్లు నందిని



**ముదిగొండ,డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

మండలంలోని బాణాపురం గ్రామంలోని క్రీసునత శేషులు మరికంటి జనార్దన్ ద్వితీయ కుమారుని వివాహానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, భాస్కర్, మరికంటి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆవుల రమాలక్ష్మారెడ్డి, వట్టికూటి వెంకటేశ్వర్లు, రాఘవ, అన్వేష్, కోలేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి



**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవిల సారథ్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, పేదలు, పోడు భూముల సాగుదారులు ధర్నా నిర్వహించారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు అందజేయాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున్న నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు.డిమాండ్లతో కూడిన మెమోరాండంను తహాశీల్దార్ కోట రవికుమార్‌కు అందజేవారు. వెంకటేశ్వర్లు, లతాదేవి మాట్లాడుతూ.... ప్రతి నెల మొదటి వారంలోనే లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు అందించాలని, ధరణి పోర్టల్‌లో లోసుగులను సవరించాలని, దళితులకు దళితబంధు, బీసీలకు బీసీబంధు, గిరిజనులకు గిరిజన బంధు పథకాలను అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు సత్యనారాయణ, ప్రభాకర్, వంకాయలపాటి ప్రసాద్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ అమిరిబోయిన తిరపయ్య, బండి శ్రీను, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాధవిరెడ్డి



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తొలుత జల్లెపల్లి గ్రామానికి చెందిన దువ్వ రమేష్ రేణుక భార్యాభర్తలు రోడ్డు ప్రమదంలో మృతి చెందగా వారి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించి జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిప్పారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పిడమర్తి సుందర్‌రావు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను పరామిర్శంచి ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అనంతరం పిండిప్రోలు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పప్పుల భద్రయ్య ఇటీవల కాలంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ/్యలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆమె వెంట తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు వెంకటరత్నం, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సయ్యద్ మధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేఖ, ముత్తయ్య, తేజావత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సిపిఐ దర్నా



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

నిరుపేదలకు ఇండ్ల స్ధలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అర్హులకి రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు ప్రతి నెల మొదటి వారంలోనే పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిరుమలాయపాలెం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఇంటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద రైతు శ్రామిక కూలీలకు నివాస స్ధలాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా ప్రకరభావంతో ఉపాధజ అవకాశాలు కోల్పోయి అదెనద ఇళ్ళలో నివసిసూనత బ్రతుకే భారంగా జీవిస్తున్నారన్నారు. దీనికి తోడు ధరణి పోర్టల్ సమస్యలతో భూమి నమోదు కాక, రుణమాఫీ చేయక, గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోడుదారులకు పట్టాలిచ్చి దళితులందరికి దళితబంధు వర్తింప చేసి, బీసీ బంధు, గిరిజన బంధు కూడా ప్రకటించి అమలు చేయాలని కోరారు. అనంతరం తహాశీల్దార్ డి పుల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సోమనబోయిన కమలమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కొలిశెట్టి వేణు, వీరభద్రం, రంగయ్య, సీపీఐ కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు పాల్గొన్నారు.

